మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV ల్లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 177 | కర్నూలు | గురువారం జూలై 24 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## దళిత యువకుడిపై దాడి అంటూ దుష్ప్రచారం

### మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడి



అమరావతి,జూలై23 ):మంత్రి వాసంశెట్టి సుభాష్ అనుచరులు ఓ దళిత యువకుడిపై దాడి చేశారంటూ సోషల్ మీడియాలో జరుగుతోన్న ప్రచారంపై మంత్రి సుభాష్ స్పందించారు .. అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. మొన్న అమలాపురం ఘటనలో ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంతమంది డబ్బులు తీసుకున్నారు.. ఉద్యోగాలు రాకపోవడంతో డబ్బులు ఇచ్చిన వారు దాడి చేశారని తెలిపారు.. అయితే, దాడి చేసినవారు. నా అనుచరులు అని వైసీపీ బ్యాచ్.. నా పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.. అవసరం లేని విషయాలు ట్రోల్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు.. గత ప్రభుత్వంలో దాచుకున్న జగన్ మద్యం తాగి మాట్లాడుతున్నారు అంటూ ఎద్దేవా చేశారు.. ఇక, నా అనుచరులు దాడి చేశారు అంటున్నారు.. అనుచరులు అంటే నా తో తిరిగారా..? నా కారు ఎప్పుడైనా ఎక్కారా..? అని ప్రశ్నించారు మంత్రి వాసంశెట్టి సుభాష్.. ఇక, సంక్షేమ పథకాల విషయంలో ప్రభుత్వం స్పష్టంగా ఉందన్నారు మంత్రి సుభాష్.. అర్హులు అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్న ఆయన.. త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం అని ప్రకటించారు.. సంక్షేమంతో పాటు అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టామని వెల్లడించారు.. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఐటీలో పెట్టుబడులు వస్తున్నాయి.. యువతకు కొత్త ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతున్నాయని మంత్రి వాసంశెట్టి సుభాష్.. వెల్లడించారు

## పార్లమెంట్‌లో ఆగని విపక్షాల రగడ

### మూడోరోజూ ఉభయసభలు వాయిదా

న్యూఢిల్లీ,జూలై23 : ప్రభుత్వ మొండి వైఖరితో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా మూడవ రోజు ఎలాంటి చర్చ లేకుండా తుడిచిపెట్టుకుపోయాయి. బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ బుధవారం ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు ప్రదర్శిస్తూ చర్చ జరపాల్సిందేనని పట్టుబట్టాయి. బుధవారం ఉదయం ప్రారంభమైన వెంటనే ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి. తిరిగి సమావేశమైన వెంటనే మరో రెండుసార్లు వాయిదా పడ్డాయి. మంగళవారం కూడా పార్లమెంటు ఎలాంటి కార్యకలపాలను నిర్వహించలేదు. రాజ్యసభ ప్రారంభం కాగానే బీహార్ ఎస్ఐఆర్ సహా పలు అంశాలపై చర్చ జరపాలంటూ రూల్ 267 కింద ప్రతిపక్షాలు 25 నోటీసులిచ్చాయి.

# ప్రతిష్టాత్మక సంస్థల పెట్టుబడులు

### పెట్టుబడులపై మరో ముందుడు
### విశాఖలో నాలుగు సంస్థల ఏర్పాటుకు అంగీకారం
### సిఎం చంద్రబాబు సమక్షంలో 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం
### భవిష్యత్ పెట్టుబడులకు అనుగుణంగా విశాఖ మాస్టర్ ప్లాన్

అమరావతి,జూలై23( ):ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్... మంత్రివర్గ సహచరులతో కలిసి పెట్టుబడుల కోసం చేస్తున్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చుతున్నాయి. ఈ క్రమంలో ప్రతిష్టాత్మత సంస్థలను రాష్ట్రానికి రప్పించడంలో మరో అడుగు ముందుకు పడింది. కొత్తగా మరో 4 కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ప్రతిష్టాత్మక సంస్థలైన సిఫి, సత్వా, బివిఎం, ఎఎన్ఎస్ఆర్ సంస్థలు రూ.20,216 కోట్ల పెట్టుబడులకు ముందుకు రాగా... ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సందర్భంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన సబ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్ ... సమావేశంలో ఆయా పెట్టుబడులు గురించి వివరించారు. ప్రతిష్టాత్మక సంస్థల రాకతో విశాఖ ఖ్యాతి మరింతగా పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ పెట్టుబడులపై ఆయా సంస్థలతో జరిపిన చర్చలు, వాటి స్థితిగతులు, బలాబలాలు వెల్లడించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ... భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలని అన్నారు. విశాఖలో భూమి లభ్యత తక్కువగా ఉందని... ఇప్పటికే అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ సహా అనేక సంస్థలకు భూములు ఇస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో విశాఖకు వచ్చే సంస్థలకు అనువైన భూమిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. మౌలిక వసతుల సమస్యలు రాకుండా ప్రణాళికలు అమలు చేయాలని సిఎం ఆదేశించారు. పూణె, బెంగుళూరు వంటి పట్టణాల్లో ట్రాఫిక్, మౌలిక సదుపాయాల సమస్యలను ఈ సందర్భంగా అధికారులు ప్రస్తావించగా... అటు-వంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. విమానాశ్రయం-రైలు కనెక్టవిటీ-, హైవే రోడ్లు, మెట్రో వంటి వాటిపై ముందస్తు ప్రణాళికలతో అధికారులు పనిచేయాలన్నారు. పూణె, బెంగుళూరు వంటి చోట్ల నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మన దగ్గర తలెత్తకుండా చూడాలన్నారు. కంపెనీలను ఏర్పాటు- చేయడంతో పాటు- సామాన్య ప్రజలు ఆయా ప్రాంతాల్లో నివసించడానికి అవసరమైన ఎకో సిస్టం కూడా ఉండాలనే విషయాన్ని గుర్తుపెట్టుకుని ప్రణాళికలు అమలు చేయాలని సిఎం అన్నారు.



సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ.15,000 కోట్ల పెట్టు-బడులు... 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,500 కోట్ల పెట్టుబడులు పెడుతుండగా, 25,000 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి.

## ఎఐ ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ

### దీంతో బీసీ హాస్టళ్లలో జవాబుదారీతనం
### త్వరలోనే యాప్ రూపొందిస్తాం
### అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలి
### ఫేస్ రికగ్నేషన్ ద్వారా విద్యార్థుల హాజరు
### సంక్షేమశాఖ అధికారులతో మంత్రి సవిత సమీక్ష

విజయవాడ,జూలై23 :ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ చేపట్టనున్నామని, త్వరలోనే దీనికి సంబంధించిన యాప్ రూపొందించనున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏఐతో బీసీ హాస్టళ్ల జవాబుదారీతనం మరింత పెరగనున్నట్లు- వెల్లడించారు. వచ్చే నెల 30లోగా హాస్టళ్లకు మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆదరణ 3.0 ద్వారా కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు- హోటల్ లో బుధవారం ఆయా జిల్లాల బీసీ సంక్షేమ శాఖాధికారులు, డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ముందుగా బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల నిర్వహణ తీరుతెన్నులను రాష్ట్ర బీసీ సంక్షేమ




శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ వివరించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## వైద్యారోగ్య శాఖ పరిధిలో సాధారణ బదిలీలు

### ఉద్యోగసంఘాలకు మినహాయింపులపై స్పష్టత ఇవ్వాలి
### ఇటీవలి బదిలీలపై లెక్కలు తేల్చాలన్న మంత్రి సత్యకుమార్



అమరావతి,జూలై23 :వైద్యారోగ్య శాఖ పరిధిలో జరిగే సాధారణ బదిలీల్లో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు మినహాయింపులిచ్చే విషయంపై స్పష్టత ఇవ్వాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇటీవల సాధారణ బదిలీల పక్రియ ముగిసిన నేపథ్యంలో ఈ అంశంపై లెక్కలు తేల్చాలని ఆయన కోరారు. మంత్రిత్య శాఖ పరిధిలో ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీల్లో నియమాల మేరకు 7,100కి పైగా వివిధ స్థాయిల్లో వైద్యులు, అధికారులు, ఇతర సిబ్బంది బదిలీ అయ్యారు. బదిలీల పక్రియలో భాగంగా 800కి పైగా సిబ్బంది వారివారి స్థానాల్లో కొనసాగారు. ఇందులో సింహ భాగంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమతమ స్థానాల్లో కొనసాగుతున్నారు. జిఎడి మార్గదర్శాల ప్రకారం గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఒకే చోట 9 సంవత్సరాలు కొనసాగవచ్చు.

# ఎడారిలో ఒయాసిస్సు..దుబాయ్ అభివృద్ధి

### అక్కడి అభివృద్ధిలో భారతీయు పాత్ర
### 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
### జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు
### పెట్టుబడులకు అనుకూలంగా ఆంధ్రప్రదేశ్
### ఆన్‌లైన్‌లోనే ఏకకాలంలో అనుమతుల ప్రక్రియ
### ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సులో సీఎం చంద్రబాబు



విజయవాడ,జూలై23 : సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ఆర్థిక సంస్కరణలు, 1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితి మారిందని తెలిపారు. ఏడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని కొనియాడారు. సరికొత్త ఆలోచనలతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమని నొక్కిచెప్పారు. వికసిత్ భారత్‌తో 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని వ్యాఖ్యానించారు. ఏపీలో 2026 జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు- చేస్తామని ప్రకటించారు. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం హర్షణీయమని అన్నారు. ఇదే సందర్భంలో దుబాయ్‌ను చూస్తుంటే తనకు అసూయ వేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని, పట్టుదలకు అది నిదర్శనంగా నిలిచిందని అన్నారు. విజయవాడలో నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సుకు సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయి. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం ఉండటం సంతోషకరం అన్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యం. నూతనంగా ఆలోచించడం వల్లే కొత్త ఆవిష్కరణలు పుట్టు-కొస్తున్నాయి. యూఏఈతో భారత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి.ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో భారత్‌కు అపార అవకాశాలు వచ్చాయి. ఉమ్మడి ఏపీలో విజన్ 2020 రూపొందించి రాష్ట్రాభివృద్ధి మెరుగుపరిచాం. రాష్ట్రంలో 2026 జనవరి నాటికి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు- చేస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 575 సేవలు అందిస్తున్నాం. ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండదన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి తీసుకొస్తున్నాం. మెరుగైన సాంకేతికతతో అద్భుతాలు సృష్టించే కాలమిది. ఆరోగ్యం, సంపద, సంతోషకర సమాజ స్థాపనే మా లక్ష్యం. ప్రభుత్వం, ప్రైవేటు- భాగస్వామ్యంతో రహదారుల వంటి అన్ని పనులు చేస్తున్నాం అని తెలిపారు. కొత్తగా పీ4 విధానం తీసుకొస్తున్నాం.. పబ్లిక్, ప్రైవేటు-, పీపుల్ పార్టనర్‌షిప్. లులు మాల్ అంతర్జాతీయంగా రిటైల్ కేంద్రాలు నిర్వహిస్తోంది. దావోస్‌లో నాలుగైదు సార్లు లులు మాల్ ప్రతినిధులను కలిసి ఏపీలో పెట్ట-బడులు పెట్టాలని కోరాం. విజయవాడ, విశాఖలో లులు మాల్స్ ఏర్పాటుకు ఆ సంస్థ ముందుకొచ్చింది. భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదే. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఎగుమతులకు విశాఖ, కాకినాడకు విస్తృత అవకాశాలు ఉన్నాయి. మొట్ట మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీనే. గ్రీన్ ఎనర్జీలో ఆకాశమే హద్దుగా అవకాశాలు ఉన్నాయి. త్వరలోనే గూగుల్ విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయనుందని వివరించారు. ఆరోగ్య రంగంలోనూ బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో పనిచేస్తున్నాం. సుందరమైన హరిత నగరంగా అమరావతిని నిర్మిస్తాం.




ఈ ఏడాది 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షిస్తాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం మార్చుకున్నాం. రాష్ట్రంలో మౌలిక వసతులకు ఎలాంటి కొరత లేదు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. నీటి వనరుల పరంగా, వ్యవసాయ రంగంలో ఏపీ అగ్రస్థానంలో ఉందని సీఎం వివరించారు. నేను జనవరిలో అబ్దులా బిన్‌ను కలిశాను.. అప్పుడు ముందు ఏపీకి రావాలని కోరాను. ఏపీ గురించి మీకు అప్పుడే అర్థం అవుతుందని చెప్పాను. ఇచ్చిన మాట ప్రకారం ఆయన ముందు ఆంధ్రప్రదేశ్‌కే వచ్చారు. యూఏఈని ఓ దేశంగా చూస్తే ప్రతి దేశానికి కొంత అడ్వంటేజ్ ఉంటుంది. దుబాయ్ ప్రాంతంలో 50 డిగ్రీల టెంపరేచర్, ఎడారి ఉన్నా ఆ ప్రాంతాన్ని వారు స్వర్గంలా మార్చారు. అక్కడి అభివృద్ధిని చూశానని.. వారు ఇంటర్నెట్ సిటీకి రూపకల్పన చేస్తే.. నేను హైటెక్ సిటీ ఏర్పాటు- చేశా.

# సంపాదకీయం

## ఇక డాలర్ టైమ్ అయిపోయిందా

బ్రిక్స్ దేశాలపై సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరించారు. ఈ కూటమి కూడా తొందర్లోనే అంతమవుతుందని ట్రంప్ అన్నారు.బ్రిక్స్ దేశాలు అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని తగ్గించేందుకు ప్రయత్నించాయని, అందుకే తాను ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ట్రంప్ శుక్రవారం వైట్‌హౌస్‌లో తెలిపారు.అయితే, ఈ సందర్భంగా ట్రంప్ ఏ దేశం పేరును ప్రత్యేకంగా ప్రస్తావించలేదుబ్రిక్స్ కూటమిలో కీలక దేశాలైన భారత్, రష్యా, చైనా తమ మధ్య త్రైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ట్రంప్ ఈ హెచ్చరికలు జారీ చేశారు.అంతకుముందు కూడా బ్రిక్స్ దేశాలపై సుంకాలు విధిస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు చేశారు.భారత్, చైనా మధ్య సంబంధాలను తిరిగి గాడిలో పెట్టేందుకు రష్యా ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతం చైనా దీనికి సానుకూలంగా స్పందిస్తోంది.చైనా, రష్యా, భారత్ మధ్య త్రైపాక్షిక సంబంధాలు కేవలం మూడు దేశాలకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా.. ఈ ప్రాంతంలో, ప్రపంచంలో శాంతిని, భద్రతను, స్థిరత్వాన్ని, అభివృద్ధిని అందించేందుకు సాయం చేస్తుందని చైనా విదేశీ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ చెప్పారు.త్రైపాక్షిక సహకారాన్ని పెంపొందించుకోవడానికి రష్యా, భారత్‌లతో చర్చలు జరిపేందుకు చైనా సిద్ధంగా ఉందని లిన్ అన్నారు.రష్యా-భారత్-చైనా (ఆర్ఐసీ) ఫార్మాట్‌ను తిరిగి ప్రారంభించేందుకు భారత్, చైనాతో రష్యా చర్చలు జరుపుతోందని అంతకుముందు ఆ దేశ డిప్యూటీ ఫారిన్ మినిస్టర్ ఆండ్రీ రుడెంకో చెప్పారు.బ్రిక్స్ విషయం ప్రస్తావించిన ట్రంప్.. " బ్రిక్స్ అని పిలిచే ఒక చిన్న గ్రూప్ త్వరలోనే అంతం కాబోతుంది. డాలర్‌ను, డాలర్ ఆధిపత్యాన్ని, ప్రమాణాలను ఇది చేజిక్కించుకునేందుకు చూసింది" అన్నారు."బ్రిక్స్ గ్రూప్‌లోని అన్ని దేశాలపై మేం 10 శాతం సుంకాలను విధించనున్నామని చెప్పాను. ఆ తర్వాత రోజే వారు సమావేశం నిర్వహించారు. కానీ, ఎవరూ హాజరుకాలేదు" అని ట్రంప్ వెటకారంగా అన్నారు.ఆ తర్వాత ట్రంప్ మరోసారి డాలర్‌ను బలోపేతం చేయాలని, ప్రపంచ కరెన్సీగా దాన్ని ఉంచాలని నొక్కి చెప్పారు."మేం డాలర్‌ను పడిపోనీయం. ప్రపంచ కరెన్సీగా డాలర్ తన హోదాను కోల్పోతే, అది ప్రపంచ యుద్ధంలో ఓడిపోయిన మాదిరే అవుతుంది" అని తెలిపారు.'బ్రిక్స్ దేశాల కూటమి గురించి విన్నప్పుడు, నేను వారిపై కఠిన వైఖరిని అనుసరించాను. ఒకవేళ ఈ దేశాలు ఏకమైతే, త్వరలోనే ఈ గ్రూప్ అంతమవుతుంది" అని అన్నారు.ఈ ఏడాది జులై 6, 7 తేదీల్లో బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో బ్రిక్స్ 17వ సదస్సు జరిగింది. ఈ సదస్సు తర్వాత కూడా అదనంగా 10 శాతం సుంకాలను విధిస్తానని ట్రంప్ హెచ్చరించారు.'బ్రిక్స్‌కు చెందిన ఏ దేశమైనా అమెరికా వ్యతిరేక విధానాలతో ఉంటే అదనంగా 10 శాతం సుంకాలను ఎదుర్కోవాలి. ఈ సుంకాల విధింపులో ఎలాంటి మినహాయింపు ఇవ్వం" అని జులై 7న ఒక సోషల్ మీడియా పోస్టులో ట్రంప్ రాశారు.ప్రపంచ పాలనను మెరుగుపర్చడం', 'అంతర్జాతీయ సుస్థిరత'పై బ్రిక్స్ రియో డిక్లరేషన్‌లో చర్చించారు. దీంతో పాటు ఏకపక్ష సుంకాలు, సుంకాలు లేకపోవడంపైనా చర్చ జరిగింది.ఈ డిక్లరేషన్ మేనిఫెస్టోలో అమెరికా పేరును ప్రస్తావించలేదు.వాణిజ్య విధానాలను వక్రీకరించి, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) నిబంధనలను ఉల్లంఘించే ఏకపక్ష సుంకాలు, నాన్-టారిఫ్ చర్యల వినియోగంపై బ్రిక్స్ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయని రియో డిక్లరేషన్ పేర్కొంది.ఏకపక్ష బలవంతపు చర్యలు విధించడం అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడం కిందకే వస్తుందని ఈ డిక్లరేషన్‌లో బ్రిక్స్ దేశాలు పేర్కొన్నాయి.ఏకపక్ష ఆర్థిక ఆంక్షలు వంటివి ప్రపంచంపై ప్రతికూల ప్రభావాలను చూపిస్తాయని తెలిపాయి.ఈ బ్రిక్స్ సదస్సులో డబ్ల్యూటీఓ నిబంధనలకు అనుగుణంగా వాణిజ్యాన్ని సమర్థిస్తూ, బహుళ పక్ష వాణిజ్య విధానం గురించి చర్చించినట్లు తెలిపింది.2020లో భారత్, చైనా దేశాలకు చెందిన సైనికుల మధ్య ఘర్షణ నెలకొనడంతో, ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. ఆ తర్వాత ఆర్ఐసీ కోసం ఎలాంటి ప్రయత్నాలు జరగలేదు.ఆర్ఐసీ ఫార్మాట్‌ను తిరిగి ప్రారంభించడాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిశీలిస్తోందని జులై 17న భారత మీడియాలో కథనాలు వచ్చాయి. మూడు దేశాలకు అనువైన విధానంలోనే ఏదైనా నిర్ణయం తీసుకుంటారని ఆ కథనాలు పేర్కొన్నాయి.షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ)లో పాల్గొనేందుకు ఐదేళ్లలో తొలిసారి భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చైనాకు వెళ్లిన సందర్భంగా.. ఆర్ఐసీ ఫార్మాట్‌పై చర్చలు జరిగాయి.ఏకపక్షం, రక్షణవాదం, అధికార రాజకీయం, బెదిరింపులు ప్రపంచానికి తీవ్ర సవాళ్లను విసురుతున్నాయి" అని జులై 14న జైశంకర్‌తో భేటీ అయిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ చెప్పారు.అందుకే, కదానికొకటి సాయపడుతూ విజయం సాధించే మార్గాలను అన్వేషించాలని అన్నారు.రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే అతిపెద్ద దేశాలు భారత్, చైనాలు.ఈ రెండు దేశాలు అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ విధించే అదనపు సుంకాల ముప్పు ముంగిట ఉన్నాయి. సుంకాలు విధిస్తామని 50 రోజుల్లో యుక్రెయిన్‌తో యుద్ధం ముగించేలా ఒప్పందానికి రావడానికి రష్యాపై ఒత్తిడి తీసుకు రానుంది అమెరికా.ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్షీణించాయని చైనా నిపుణులు అంటున్నారు.చైనీస్ న్యూస్ అవుట్‌లెట్ గ్వాంచాలో జులై 13న రాసిన కథనంలో.. అమెరికా, భారత్ మధ్య కొనసాగుతోన్న వాణిజ్య సంక్షోభాన్ని ఫుడాన్ యూనివర్సిటీకి చెందిన ఝి చావో ప్రస్తావించారు.భారత్‌ను కట్టడి చేసేందుకు పాకిస్తాన్‌ను వాడుకోవడం, రెండు దేశాల మధ్య బలవంతంగా సయోధ్యను కుదర్చడం వంటి వ్యూహాన్ని అమెరికా అవలంభించిందని ఆయన అన్నారు.చైనాకు చెందిన ఇంటర్నేషనల్ స్కాలర్ ప్రొఫెసర్ జిన్ కాన్‌రాంగ్ కూడా ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్షీణిస్తుండటంతో.. అమెరికా, పాకిస్తాన్ మధ్య సంబంధాలు ఇటీవల మరింత మెరుగుపడ్డాయని తెలిపారు.

# ఈ చలాన్ పేరుతో వచ్చే లింక్స్ తొందరపడి క్లిక్ చేయకండి

**సామాజిక మాధ్యమాల్లో "ఆర్టీఓ ట్రాఫిక్ చాలన్ .ఏపీకే " అనే పేరుతో వస్తుంది... నమ్మకండి**
**నకిలి ఎపికె ఫైల్స్ ను క్లిక్ చేస్తే సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోతారు. మీ ఖాతాల్లోని డబ్బులు దోచేస్తారు**
**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు, జూలై 23 (శ్రీచక్ర): ఈ చలాన్ పేరుతో వచ్చే సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ చలాన్ పేరుతో వచ్చే లింక్స్ తొందరపడి క్లిక్ చేయొద్దని సూచించారు.వివిధ సామాజిక మాధ్యమాల్లో "ఆర్టీఓ ట్రాఫిక్ చాలన్ .ఏపీకే "అనే పేరుతో వైరల్ అవుతోందన్నారు. ఈ లింక్‌ను క్లిక్ చేసి డౌన్‌లోడ్ చేసుకునే వారి ఫోన్‌లో రహస్య సమాచారాన్ని సైబర్ నేరగాళ్లు చోరీ చేసే ప్రమాదం ఉందన్నారు. ఇదివరకు పిఎం కిసాన్ యోజన, ఎస్బీఐ క్రెడిట్ కార్డులు, రివార్డులు, కెవైసి అప్డేట్ పేర్లతో సైబర్ మోసాలకు పాల్పడే నేరగాళ్లు నూతన ఎత్తుగడకు పథకం వేసి ట్రాఫిక్ చలానా పేరుతో ప్రజల బ్యాంకు ఖాతాలలోని డబ్బులను లూటీ చేసేందుకు సిద్ధమయ్యారని గుర్తించుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ చలాన్ పేరున నేరం ఇలా :ముందుగా ఏపీకే ఫైల్ ను పంపుతారు. నమ్మదగిన వాట్సాప్ గ్రూపులలో షేర్ చేస్తారు. ఆ గ్రూపులో ఉన్న సభ్యులు దానిని నమ్మి ఆలోచించకుండా జీజూని ఫైల్ ను క్లిక్ చేసి ఇన్స్టాల్ చేస్తారు. వెంటనే ...మీ అనుమతి లేకుండా క్రెడిట్ కార్డు నుంచి ఆన్లైన్లో కొనుగోళ్లు జరిగినట్లు మెసేజ్లు వస్తాయి. ఏపీకే ఫైల్ ను మీరు ఇన్స్టాల్ చేస్తే : అది మీ సీఎంఎస్ లను యాక్సెస్ చేయగలదు(ఓటీపీలను తెలుసుకోవచ్చు). మీ బ్యాంక్ అకౌంట్, క్రెడిట్ కార్డు వివరాలను తెలుసుకోవచ్చు. మీ ఫోన్ను ఓ రిమోట్ మాదిరి సైబర్ నేరగాళు నియంత్రించగలరు. ప్రజలకు సూచనలు :గుర్తు తెలియని, అనధికార లింక్లను క్లిక్ చేయకండి. ఏపీకే ఫైల్స్ డౌన్లోడ్ చేయకండి. వాట్ అప్ గ్రూపుల్లో షేర్ చేస్తే వచ్చే మెసేజ్లను గుడ్డిగా నమ్మకండి. నేరగాళ్లు వాటిని అధికారికంగా ఉన్నట్లే మాయ చేసి వాటిని అలా పెడతారు. యాప్స్ ను ఎల్లప్పుడు గూగుల్ ప్లే స్టోర్ నుంచే డౌన్లోడ్ చేయండి. ఓటీపీ అలర్ట్స్ ను ఎనేబుల్ చేసుకోండి. ఏవైనా మీ అనుమతి లేకుండా లావాదేవీలు జరిగినట్లు అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే కార్డును బ్లాక్ చేయండి.సైబర్ నేరాల పట్ల ఫిర్యాదు చేయడానికి వెంటనే 1930 కి కాల్ చేయాలని లేదా డబల్యూడబల్యూడబల్యూ .సైబర్క్రైమ్ .గోవ్ .ఇన్ ద్వారా తెలియజేయాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి జన్మదిన వేడుకలు





మంత్రాలయం, జూలై 23,(శ్రీచక్ర) : మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి జన్మదిన వేడుకలు హైదరాబాద్ లోని అపార్ట్ మెంట్ లో బుధవారం ఘనంగా జరిగాయి. మంత్రాలయం నియోజకవర్గంలోని వైసీపీ మండల అధ్యక్షులు భీమిరెడ్డి, పెద్దకడుబూరు మండల నాయకులు పురుషోత్తం రెడ్డి నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్ చేరుకుని పూల మాలలు వేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి జన్మదినం సందర్భంగా మంత్రాలయంలో సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో రాఘవేంద్ర కూడలిలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుపతి నుండి కువైట్‌కు విమాన సర్వీసులపై ఎంపీ గురుమూర్తి చొరవఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సీఈఓ అలోక్ సింగ్‌కు వినతి పత్రం సమర్పణ



తిరుపతి, జూలై 23(శ్రీచక్ర)తిరుపతి విమానాశ్రయం నుండి కువైట్‌కు నేరుగా అంతర్జాతీయ విమాన సర్వీసులు ప్రారంభించా లంటూ తిరుపతి లోకసభ సభ్యుడు మద్దిల గురుమూర్తి తీవ్రంగా పట్టించారు. ఈ మేరకు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సీఈఓ శ్రీ అలోక్ సింగ్‌ను కలిసి, ఈ వంతెన సదుపాయం ఏర్పాటుకు సంబంధించిన వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ, తిరుపతి విమానాశ్రయం వ్యూహాత్మకంగా కీలక ప్రదేశమని, రాయలసీమ సహా చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాల నుండి గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన ఉద్యోగుల సంఖ్య విపరీతంగా ఉన్నదని పేర్కొన్నారు. తిరుపతి నుండి నేరుగా కువైట్‌కు విమాన సర్వీసు అందుబాటులో ఉంటే వలసదారులకు ప్రయాణంలో సమయం, ధనం రెండింటిలోనూ మేటి లాభాలు చేకూరతాయని వివరించారు.ఈ వినతిపై ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సీఈఓ శ్రీ అలోక్ సింగ్ సానుకూలంగా స్పందించారని, అవసరమైన అధ్యయనాల అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు ఎంపీ తెలిపారు. ఈ భేటీతో తిరుపతి అంతర్జాతీయ వైమానిక సేవల్లో మరింత అభివృద్ధి ఆశిస్తున్నామని ప్రయాణికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# యూరియా పంపిణీ సజావుగా జరిగేలా చూడాలి

**కృత్రిమ కొరత సృష్టిస్తే, క్రిమినల్ కేసులు నమోదు చేయండి**
**బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం వేగవంతం చేయండి**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




కర్నూలు, జూలై 23 (శ్రీచక్ర): రైతులకు యూరియా పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు..యూరియా అమ్మకాల్లో కృత్రిమ కొరత సృష్టిస్తే, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బుధవారం యూరియా పంపిణీ, స్వర్ణాంధ్ర పి 4 ఫౌండేషన్, తాగునీరు అంశాలపై సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, మండల స్పెషల్ అధికారులతో, మున్సిపల్ కమిషనర్లతో, ఎంపిడిఓలు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు, తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా పంపిణీ పై ప్రతి షాప్ ను తనిఖీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని మండల వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.. యూరియా ఎంత స్టాక్ వచ్చింది, రికార్డు పరంగా రైతులకే చేరిందా లేక డైవర్షన్ ఏమైనా ఉందా అని ప్రతి షాపు వెరిఫై చేసి నివేదిక పంపాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.. ఈ అంశం గురించి ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లు కూడా నివేదికలు తెప్పించుకొని స్క్రూటినీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..కృత్రిమ కొరత సృష్టిస్తే, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదోని సబ్ కలెక్టర్, ఆదోని, కౌతాళం మండల వ్యవసాయ శాఖ అధికారులతో ఆయా ప్రాంతాల్లో యూరియా పంపిణీ గురించి ఆరా తీశారు.ప్రతి రైతు సేవా కేంద్రం లో యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, జాయింట్ కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఈ అంశంపై పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..నిర్దేశించిన లక్ష్యం మేరకు బంగారు కుటుంబాల దత్తత జూలై 31 వ తేదీ నాటికి పూర్తి కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..దత్తత కుటుంబాల దత్తత ప్రక్రియ పురోగతిపై కలెక్టర్ అన్ని మండలాల ఎంపిడిఓ లను అడిగి తెలుసుకున్నారు..సామర్థ్యం కలిగిన వివిధ వర్గాల భాగస్వామ్యంతో దత్తత ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను, ఎంపిడిఓ లను ఆదేశించారు. త్రాగునీటికి సంబంధించి పత్రికల్లో ప్రతికూల వార్తలు వస్తున్నాయన్నారు.. ఎక్కడైనా త్రాగునీటి సమస్య ఉంటే రవాణా ఏర్పాటు చేయమని చెప్పడం జరిగిందని, అయినప్పటికీ ఇలాంటి సమస్యలు రావడం ఏంటని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు... ఎక్కడైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే పంచాయితీ లేదా మండల నిధుల నుండి చేయించుకోవాలన్నారు... తుగ్గలి మండలం ముక్కెళ్ల గ్రామంలో, హాలహర్వి మండలంలోని చింతకుంట గ్రామంలో 20 రోజులకు ఒకసారి త్రాగునీరు, నెట్రవట్టి గ్రామంలో నీరు రంగు మారిందని ప్రతికూల వార్తలు వచ్చాయని, సంబంధిత అధికారులను వివరణ కోరారు..ఆయా ప్రాంతాల్లో నీటి సమస్యలను పరిష్కరించడం జరిగిందని అధికారులు వివరణ ఇచ్చారు..ప్రతికూల వార్తలకు వెంటనే రిజాయిండర్ ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఎక్కడైనా తాగునీటి సమస్య వస్తే వెంటనే అక్కడికి వెళ్ళి,పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, జిల్లా పరిషత్ సీఈఓ, డిపిఓ, ఎంపిడిఓ లను ఆదేశించారు. త్రాగునీటి సమస్యలపై వారానికి ఒకరోజు సమీక్షలు నిర్వహించుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు... పైప్ లైన్ ఏమైనా డ్యామేజ్ అయి ఉంటే వెంటనే చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.. గత ఏడాది లాగానే ఈ ఏడాది కూడా హంద్రీ నీవా నీటితో జిల్లాలో ఉన్న 33 చెరువులను కూడా మార్చి వరకు నీటితో నిండి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..అలాగే కార్పొరేషన్, మున్సిపాల్టీ లలో కూడా తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య,ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, , కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

# జాలవడి గ్రామానికి సచివాలయం సర్వేయర్ ఎవరు....?




,పెద్దకడుబూరు, జూలై ,22( శ్రీ చక్ర): -పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవడి గ్రామ సచివాలయం సర్వేర్ గత రెండు నెలల నుండి జాలవడి గ్రామంలో రైతులకు పూర్తిగా అందుబాటులో లేకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గత పది రోజుల క్రితం సచివాలయ సిబ్బందిని బదిలీల ప్రక్రియలో భాగంగా జాలవడి గ్రామ సచివాలయ సర్వేయర్ మహేష్ ను కోసిగి మండల కేంద్రమైన దొడ్డి బెలగల్ కు ట్రాన్స్ఫర్మర్ కావడంతో, జాలవడి గ్రామ సచివాలయం సర్వేయర్ పోస్ట్ ఖాళీగా ఉండడంతో జాలవడి గ్రామానికి మాత్రం ఇప్పటివరకు జిల్లా అధికారులు సచివాలయ సర్వేయర్ ను నియమించకపోవడంపై జాలవడి గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు స్పందించి భూ రెవెన్యూ సమస్యలపై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి జాలవడి గ్రామ సచివాలయం సర్వేయర్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని జాలవడి గ్రామ ప్రజలు కోరుతున్నారు. జాలవడి గ్రామ సచివాలయం సర్వేయర్ లేకపోవడంతో గ్రామంలోని భూ రెవెన్యూ సమస్యలు చాలా పెండింగ్లో పేరుకుపోయాయని, భూ తగాదాలు, భూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికై వెంటనే జాలవడి గ్రామానికి గ్రామ సచివాలయం సర్వేయర్ ను నియమించాలని జిల్లా కలెక్టర్ ను జాలవడి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# చెందోడు లో ఇంటింటికి టీడీపీ ప్రచారం

కోట జూలై 23 (శ్రీ చక్ర ) : కోట మండలం: చెందోడు - విద్యానగర్ పంచాయతీలో "సూపరిపాలనలో తొలి అడుగు" ఇంటింటికి తెలుగుదేశం ప్రచారం బుధవారం జరిగింది.ఈ సందర్భంగా గూడూరు నియోజక వర్గం శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాలు మేరకు చెందోడు - విద్యానగర్ పంచాయతీలో "సూపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుపతి జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి వాకా.విజయ భాస్కర్ రెడ్డి ఆధ్యారంలో టిడిపి బూత్ కన్వీనర్ చల్లా. శ్రీనివాసులు,చల్లా.వెంకటేశ్వర్లు, మొగిలిగుంట.వెంకటేశ్వర్లు,కే ఎస్ ఎస్ సభ్యులు టిడిపి కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు



## హెచ్ఎన్ఎస్ఎస్ నుండి నీరు విడుదల అవుతున్న సందర్భంగా గాజులదిన్నె ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయండి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, జూలై 23 (శ్రీచక్ర): కర్నూలు నగరానికి నీటి సమస్య తలెత్తకుండా నీటి పారుదల సలహా మండలి సమావేశ తీర్మానం ప్రకారం హెచ్ఎన్ఎస్ఎస్ నుండి నీరు విడుదల అవుతున్న సమయంలోనే గాజులదిన్నె ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా హెచ్ఎన్ఎస్ఎస్ డిఈ ని ఆదేశించారు. బుధవారం కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామం వద్ద హంద్రీ నీవా విస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హంద్రీ నీవాను పరిశీలిస్తూ నీటి ప్రవాహం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా హంద్రీ నీవా నీటితో 68 చెరువులను కూడా నింపే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్ఎన్ఎస్ఎస్ ఇంజనీర్ లను ఆదేశించారు. అదే విధంగా కాలువ వెంబడి ఉన్నటువంటి కృ ష్ణగిరి రిజర్వాయర్, పత్తికొండ రిజర్వాయర్ మరియు అన్ని తూముల ద్వారా ఆయకట్టుకు నీటిని ఇవ్వాలని కలెక్టర్ హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఇంజనీర్లను ఆదేశించారు. కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఇంచార్జి ఈ ఈ ప్రసాద్ రావు, డి ఈ ఈ కొండన్న, చెన్నయ్య, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

## పచ్చదనం పెంపునకు ప్రాధాన్యం

### అన్ని ఉద్యానవనాల స్థలాల్లో మొక్కలు నాటాలి నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం



కర్నూలు, జూలై 23 (శ్రీచక్ర): నగరంలో పచ్చదనం పెంచేందుకు అధిక ప్రాధాన్యమివ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పెద్ద మార్కెట్, పాతనగరం, సి.క్యాంపు, బిర్లా కాంపౌండ్ ప్రాంతాల్లో పలు పార్కులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రస్తుత వర్షాకాలంలో నగర పరిధిలో దాదాపు ముప్పై వేల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రోజువారి ప్రణాళికతో ఈ ఏడాది ఆఖరుకు మొక్కలు నాటడం పూర్తి చేస్తామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, పార్కు, ప్రభుత్వ, స్థలాల్లో విస్తృతంగా మొక్కలు నాటుతున్నామని, ప్రజలు సైతం తమ వంతు సహకారంగా మొక్కల సంరక్షణకు సహకరించాలని కమిషనర్ కోరారు. కాగా అంతకన్నా ముందు కమిషనర్.. పాత బస్టాండ్ అన్న క్యాంటీన్‌ను, సీతరామ్ నగర్‌లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అదేవిధంగా కొండారెడ్డి వద్దనున్న పార్కును పరిశీలించారు. లైటింగ్, వాటర్ ఫౌంటెన్‌ల మరమ్మత్తులు చేపట్టాలని, నైట్ వాచ్మెన్‌ను పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, ట్రైనీ ఏఈ స్వాతి, కాంట్రాక్టర్ లక్ష్మి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో గర్భవతులు, పిల్లలు, బాలింతలకు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

### చిన్నటేకూరు గ్రామంలో అంగన్వాడి సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, జూలై 23 (శ్రీచక్ర): అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులు, పిల్లలు, బాలింతలకు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామంలో అంగన్వాడి సెంటర్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రంలో మహిళలు, పిల్లలకు అందుతున్న సేవలను పరిశీలించారు..పిల్లలు, గర్భిణీలు, బాలింతల్లో పౌష్టికాహార లోపం లేకుండా చూడాలని, వారికి పోష్టికాహార కిట్లను పంపిణీ చేసి, వాటిని వినియోగించుకునేలా చూడాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. అలాగే పిల్లలు, గర్భవతులకు అవసరమైన వైద్యసేవలు అందేలా పర్యవేక్షణ చేయాలన్నారు.. అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న న్యూట్రీ గార్డెన్ ల్లో కూరగాయలను, ఆకుకూరలను ఎక్కువగా పండించాలని, తాజాగా పండించిన కూరగాయలను, ఆకుకూరలను అంగన్వాడి కేంద్రాలలో వినియోగించుకోవాలన్నారు. అనంతరం వంట గదిలో పిల్లలకు వండిన ఆహారాన్ని కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి నిర్మల, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## తుంగభద్ర నదిలో మహిళ మృత దేహం



మంత్రాలయం, జూలై 23,(శ్రీచక్ర) :మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం వెనక భాగంలో ఉన్న తుంగభద్ర నదిలో బుధవారం గుర్తు తెలియని మహిళ మృత దేహం (55)లభ్యమైంది. ఎస్సై శివాంజల్ తెలిపిన వివరాల మేరకు,ఆకుపచ్చ కలర్ చీర, అదే డిజైన్ గల జాకెట్ వేసుకున్న మహిళా మృత దేహం నదిలో తేలియాడుతూ ఉండగా స్థానికులు గమనించి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకొని వీఆర్వో భీమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మహిళా మృత దేహం సంబంధించిన ఆనవాల్లు ఆచూకీ తెలిసిన వాళ్ళు మంత్రాలయం పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలను అందించాలి

### డా.బి.ఆర్.అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, జూలై 23 (శ్రీచక్ర): వసతిగృహాల్లో ఉన్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలను అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.బుధవారం కల్లూరు మండలం చిన్నటేకూరులో ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలు, విద్యా బోధన గురించి అడిగి తెలుసుకున్నారు.. పిల్లలు పడుకోవడానికి అదనంగా రెండు గదులు ఏర్పాటు చేసేందుకు ఎస్టిమేట్స్ తయారుచేసి పంపించాలని సిద్ధం చేయాలని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి ని ఆదేశించారు..అలాగే కళాశాలలో కొన్ని గదుల్లో పైకప్పు పాడయినందువల్ల వాటితో పాటు, అవసరమైన ఇతర మరమ్మతులకు ఎస్టిమేట్స్ పంపించాలని కలెక్టర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ ను ఆదేశించారు..వీటిని మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.. టాయిలెట్ లను పరిశీలిస్తూ, మరింత మెరుగ్గా టాయిలెట్లను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కో ఆర్డినేటర్ ను ఆదేశించారు. ఆర్ఓ మినరల్ ప్లాంట్ ఏర్పాటు చేయించాలని కో ఆర్డినేటర్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ స్పందిస్తూ ఆర్వో ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.. విద్యార్థులకు గణితం లెక్చరర్ బోధిస్తున్న తరగతి గదిలో విద్యార్థులతో పాటు కలెక్టర్ వెనుక కూర్చుని గణితం పాఠాన్ని విన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించాలని కలెక్టర్ అధ్యాపకులకు సూచించారు..అలాగే మెనూ ప్రకారం రుచికరమైన మంచి భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందినిఆదేశించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఐఐటీ నీట్ అకాడమీ ఇంచార్జి ఉమామహేశ్వరప్ప, ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఎఫ్ ఎక్స్ చైర్మన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణలో ప్రాజెక్ట్ లన్నీ అక్రమ ప్రాజెక్టులే

### బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి



కర్నూలు, జూలై 23 (శ్రీచక్ర): తెలంగాణలో ప్రాజెక్ట్ లన్నీ అక్రమ ప్రాజెక్టులే అయిన కూడా తెలంగాణ ప్రజల సంక్షేమంను బీజేపీ పార్టీ కోరుకుంటుంది బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం కర్నూలు పట్టణంలోని స్థానిక మౌర్య పరిణయ హాల్లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీజీపీ పార్టీ బలోపేతం కోసం నూతన అధ్యక్షుడు మాధవ్ జిల్లాల పర్యటన చేస్తున్నారు. మొదటగా రాయలసీమ ప్రాంతం కడప జిల్లా నుంచి పర్యటన ప్రారంభమవుతుందని చెప్పారు.జిల్లాల పర్యటన వల్ల బీజేపీ పార్టీ మాధవ్ ఆధ్వర్యంలో బలోపేతం కానుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసంలోని జనసేన టిడిపి పార్టీలకు కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూడా చాలా సభల్లో రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం సహకారం అందిస్తుందని చెప్పారు. టీటీడీలో పనిచేసే కొంతమంది హిందూ ధర్మాలను వ్యతిరేకించే వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకొని విధులనుంచి తొలగించడానికి స్వాగతిస్తున్నామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేసే ఇతర అన్యమతస్తులు వారందరు వారే స్వచ్ఛందంగా వైదలగాలని కోరుతున్నాము అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏపీ జలాల విషయంలో లేని వివాదాలను సృష్టిస్తోంది. అక్రమంగా ప్రాజెక్టులు నిర్మించిన తెలంగాణ సముద్రంలోకివెళ్లే జలాలను వాడుకుంటామంటే వివాదం సృష్టిస్తోంది.ఇది దుర్మార్గం,రాయలసీమ రైతులు శ్రీశైలం కోసం భూములు త్యాగం చేస్తే చుక్క నీరు వాడుకోలేని పరిస్థితి ఉంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు కప్పి పుచ్చుకునేందు సెంటిమెంట్ రాజకీయాలు చేస్తుంది. రాయాలసీమ పెండింగ్ ప్రాజెక్టులు, బనకచర్ల ప్రాజెక్టులపై తెలంగాణ లేఖ రాయడం దారుణం. ఏపీ కూడా లేఖ రాస్తే తెలంగాణ లో ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదు. తెలంగాణలో ప్రాజెక్ట్ లన్నీ అక్రమ ప్రాజెక్టులే అయిన కూడా తెలంగాణ ప్రజల సంక్షేమంను బీజేపీ పార్టీ కోరుకుంటుంది. నిధులు లేక తెలంగాణ ప్రాజెక్టులు నిలిచి పోవాలని వాళ్లే కోరుకుంటున్నారు. ఆంధ్ర ప్రజల నోట్లో మట్టి కొట్టడానికి తెలంగాణ లేఖ రాసిందన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతున్న 'ఆపరేషన్ క్యాంపస్ సేఫ్ జోన్ స్పెషల్ డ్రైవ్

**షాపుల యజమానులపై కోట్ప యాక్టు ప్రకారం కేసులు నమోదు చేసి**
**రూ. 2 లక్షల 24 వేల 3 వందల 10 రూపాయల జరిమానా**
**విద్యాసంస్థల వద్ద 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తుల అమ్మకం నిషేధం**



కర్నూలు, జూలై 23(శ్రీచక్ర): జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థల వద్ద 100 గజాల దూరంలో సిగరెట్ మరియు పొగాకు సంబంధిత ఉత్పత్తులు విక్రయించడం నిషేధించడమైనదని, ఆపరేషన్ క్యాంపస్ సేఫ్ జోన్' స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సంధర్భంగా బుధవారం పోలీసు అధికారులు తమ పరిధులలోని ఆయా పాఠశాలు, కళాశాల, విద్యా సంస్థలను సందర్శించి 100 గజాలలోపు టీ షాపులు, పాన్ షాపులు, కిరాణం షాపులలో సిగరెట్లు, కైనీ, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తులు అమ్మడం నిషేధమని షాప్ నిర్వహకులకు తెలిపారు. ( జూలై 8 నుండి జూలై 19 వరకు) జిల్లాలోని కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలోని ఆయా పోలీసుస్టేషన్ ల పరిధిలలోని విద్యాసంస్థల వద్ద తనిఖీలు చేపట్టారు.నిబంధనలకు విరుద్ధంగా పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న 1,441 షాపుల యజమానుల పై కాట్ప యాక్టు ప్రకారం కేసులు నమోదు చేశారు. రూ. 2 లక్షల 24 వేల 3 వందల 10 రూపాయల జరిమానా (సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం) విధించారు. సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి ఉద్దేశించిన కార్యక్రమమని పోలీసు అధికారులు తెలిపారు. యువత భవిష్యత్ ని కాపాడేందుకు ఈ తరహా నిషేధిత పదార్థాల వినియోగాన్ని నిరోధించాల్సిన అవసరం ఉందని పోలీసు అధికారులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి యువతను పాడు చేసే మత్తు పదార్థాలు , అక్రమంగా పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలు కలిగి ఉండి విక్రయాలు జరిపినా కోట్పా చట్టం ప్రకారం ఆ షాపులను సీజ్ చేసి , ఆ షాపు యజమానుల పై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ముప్పు




భీమవరం జూలై 23 శ్రీచక్ర. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ముప్పు వాటిల్లేలా చేస్తాయని, ప్లాస్టిక్ వాడకం నిషేధంపై నిర్లక్ష ధోరణి పనికిరాదని చినరంగానిపాలెం మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోడె వెంకట్రావు అన్నారు. ప్లాస్టిక్ నిషేధ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ నాగరాణి పిలుపుమేరకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకట్రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ ను మన జీవితాల నుంచి నిషేధించి ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, అందుకు ప్రతిఒక్కరూ చేయి చేయి కలిపి ప్లాస్టిక్ ను నిర్మూలించి స్వచ్ఛమైన సమాజాన్ని స్థాపించుకుందామన్నారు. నిషేధ కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పిఈటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పి రాజబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా నూతన కమిటీ ప్రకటించిన అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపిన బీజేపీ నాయకులు



తిరుపతి,జూలై23(శ్రీచక్ర):భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా కార్యాలయం నందు,జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ని,తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జి భాను ప్రకాష్ రెడ్డిని తిరుపతి లోని బీజేపీ కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి,నూతన జిల్లా కమిటీని ప్రకటించినందుకు బీజేపీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.నూతనంగా నియమితులైనప్రధాన కార్యదర్శులు డాక్టర్ నరేష్, బీడీ బాలాజీ, సత్యవేడు మునికృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రశాంతి రాజు,మల్లకుప్పం శేఖర్,కార్యదర్శి డి వి ఎస్ ప్రసాద్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నవీన్ రాయల్,బీజేపీ నేత, డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు ధన్యవాదములు తెలిపిన వారిలో ఉన్నారు.

## బ్యాంకు ఖాతా వివరాలను అపరిచితులకు తెలియకుండా జాగ్రత్త పడాలి




భీమవరం జూలై 23 శ్రీ చక్ర బ్యాంకుల ద్వారా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు ఉన్నాయని, బ్యాంకుల పట్ల అవగాహన కలిగి ఉండాల ని భీమవరం కెనార బ్యాంక్ మెయిన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ కే కాశీ విశ్వనాథ్ అన్నారు. భీమవరం కేజీఆర్ఎల్ కళాశాలలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో బ్యాంకుల జాతీయకరణ దినోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. బ్యాంక్ చీఫ్ మేనేజర్ కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ బ్యాంకులు 1969లో జాతీయమై దేశ ఆర్థిక వ్యవస్థలో వెన్నుముకగా నిలబడ్డాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఐ రామచంద్ర మూర్తి మాట్లాడుతూ జాతీయకరణ కారణంగానే బ్యాంకుల సేవలు పట్టణ ప్రాంతాల నుండి గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించాయని, గ్రామీణ ప్రాంత ప్రజలు బ్యాంకుల సేవలు ద్వారా అనేక ఆర్థిక ప్రయోజనాలను పొందగలిగారని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ నగదును సురక్షతంగా పొందు పరుచుకునేందుకు బ్యాంకు ఖాతా కలిగి ఉండాలన్నారు. బ్యాంకు ఖాతా వివరాలను అపరిచితులకు తెలియ కుండా జాగ్రత్త పడాలని అన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్లు మురళీ మోహన్, ఐజాక్, రాంబాబు, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## అంటు కట్టిన కూరగాయల మొక్కలు పంపిణీకి సిద్ధం




తాడేపల్లిగూడెం జూలై 23 శ్రీచక్రఉద్యాన పరిశోధన స్థానం, డా॥ వై.యస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం, వెంకట్రామన్నగూడెం నందు ఉన్న విశిష్ట రక్షిత సాగు, పరిశోధన మరియు శిక్షణా కేంద్రంలో అంటు కట్టిన కూరగాయల మొక్కలు (వంగ, టమోట, మిరప) తయారుచేయబడుతుంది. అనేక దేశాలలో కూరగాయల ఉత్పత్తి, నేలలో వ్యాధుల వల్ల దిగుబడి తగ్గుతుంది. ఇది రైతుల జీవనోపాధిని ప్రభావితం చేస్తుంది. అంటుకట్టుట యొక్క అభ్యాసం కూరగాయల ప్రపంచంలో సాపేక్షంగా కొత్త పద్ధతి. గ్రాఫ్టెడ్ కూరగాయల వాడకం డిమాండ్ గత కొంతకాలంగా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోంది. అంటుకట్టిన కూరగాయల నారును ఉపయోగించడం వల్ల నేల ద్వారా సంక్రమించే వ్యాధులు మరియు నెమటోడ్లు వంటి తెగుళ్ళకు ఎక్కువ నిరోధకతను మరియు ఎక్కువ పంట కాలం, ఎక్కువ పంట కోతలు కలిగి ఉంటాయి. ఈ అంటు కట్టిన కూరగాయల నారు కావాల్సినచో 30 రోజులు ముందుగా విశిష్ట రక్షిత సాగు, వెంకట్రామన్నగూడెం నందు నమోదు చేసుకుని, ఏ రకం ఎంత మోతాదులో కావాలో ప్రధాన శాస్త్రవేత్త బి. రమేష్ బాబు తెలిపారు వ్యవసాయ అధికారులు కోరుతున్నారు.ఈ ప్రక్రియలో భాగంగా యం. రమణ రెడ్డి, కప్పలకుంట గ్రామం నుండి 4000 అంటు కట్టిన వంగ మొక్కలును, డా.కె. గోపాల్, ఉపకులపతి, డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది.సంప్రదాయ టమోట, మిరప వంగడాల కంటే గ్రాఫ్టెడ్ వంగడాల వాడకం వల్ల దిగుబడులు 30-50 శాతం పెరిగినట్లు రైతులు నివేదిస్తున్నారు. అదే విధంగా వంగలో రెండింతలు దిగుబడి నమోదు చేయుటకు అవకాశం ఉంది.రైతులకు అంటు కట్టిన కూరగాయల మొక్కలను పది రూపాయలకు ఇవ్వటం జరుగుతుందని కావలసినవారు, 9492185716 ఈ నెంబర్ కు ఫోన్ ద్వారా తెలపాలన్నారు.

## జాబ్ మేళా లో 224 మంది అర్హతఅర్హులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కోనేటి.




పిచ్చాటూరు,జూలై 23(శ్రీచక్ర)ప్రతి నియోజకవర్గంలోని యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని,అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ,ఆధ్వర్యంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం యొక్క సహాయ సహకారాలతో ఎంకేటి మహల్,పిచ్చాటూరు నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగినది.ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు కోనేటి అదిమూలం జాబ్ మేళానుప్రారంభించారు.ముఖ్య అతిధులు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం,జాబ్ మేళా ను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు 20 లక్షలు ఉద్యోగాలలో భాగంగా ఇక్కడ ఈరోజు జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారికి 12000/- నుంచి 20000/- వరకు వేతన సదుపాయం కలదు అని తెలియజేశారు అదేవిధంగా ఉద్యోగంలో సెలెక్ట్ కాని వారికి త్వరలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తాను అని తెలియజేశారు.స్థానిక శాసన సభ్యులు కోనేటి అదిమూలం మాట్లాడుతూ మన సత్యవేడు నియోజకవర్గం లో ప్రతి 90 రోజులకు ఒకసారి సత్యవేడు నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి ఒక మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా ఒక జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలియజేశారు.ఏపీఎన్ఎస్డిసి డిఎస్డిఓ ఆర్. లోకనాథం,మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించే దిశగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ మెగా జాబ్ మేళాకి15 బహుళ జాతీయ కంపెనీలు మెగా జాబ్ మేళాకు హాజరు అవ్వగా 314మంది హాజరవుగా, 224 మంది వివిధ కంపెనీలకు ఉద్యోగ (సెలెక్ట్)అర్హత పొందడం జరిగినది అలాగే 31 మంది ఇంటర్వ్యూకు షార్ట్ లిస్ట్ అవడంజరిగినది.ఈకార్యక్రమంలోమహమ్మద్ రఫీ ఎంపీడీవో,పిచ్చాటూరు మండల ఎస్సై,ఇల్లన్ గోవన్,నాగలాపురం, ఆర్.లోకనాథం,జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి,తిరుపతి జిల్లా,స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు, ఏపీఎస్డిసి తిరుపతి జిల్లా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 14, 15 వ తేదీలలో తిరుపతి జిల్లాలో జరిగే జాతీయ మహిళా సాధికారితకు సంభందించిన కాన్ఫరెన్స్ ను విజయవంతం చేయాలి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మహిళా సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది : ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు**




తిరుపతి,జూలై 23(శ్రీచక్ర) : సెప్టెంబర్ 14,15 వ తేదీలలో తిరుపతి జిల్లాలో జరిగే జాతీయ మహిళా సాధికారిత కు సంభందించిన కాన్ఫరెన్స్ ను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు.బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫ రెన్స్ హాలు నందు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు,రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సత్యప్రసాద్,ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ సూర్యదేవర,ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఓఎస్డి,పెట్టన్న చౌదరి, టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు,టిటిడి ఈ.ఓ. శ్యామల రావు,జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్,జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్,తిరుపతి నగరపాలక కమిషనర్ ఎన్.మౌర్య లతో కలసి సెప్టెంబర్ 14,15 తేదీలలో తిరుపతి నందు జరిగే జాతీయ మహిళా సాధికారత సదస్సు నిర్వహణ,ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ మాట్లాడుతూ దేశం మొత్తం మీద 31 అసెంబ్లీలు ఉన్నాయి ప్రతి అసెంబ్లీలో కూడా వివిధ రకాల కమిటీలు ఉంటాయన్నారు.పార్లమెంటు స్పీకర్ గారు నూతన ఒరవడి తీసుకుని రావడం జరిగిందన్నారు.ఈ కమిటీలలో మహిళా కమిటీలు కూడా ఉంటాయి ఈ కమిటీల ద్వారా అనేక సమస్యలపై చర్చలు జరుగుతుంటాయి అన్నారు. ప్రతి సమస్యను స్పీకర్,డిప్యూటీస్పీకర్ పరిష్కరించాలంటే కష్టమైన పని అని అసెంబ్లీలో వివిధ రకాల కమిటీలు ఉంటాయని ఒక కమిటీ ఒక్కొక్క విషయం పైన చర్చించడం జరుగుతుందని తెలిపారు.అందులో భాగంగానే మహిళ సాధికారతకు సంబంధించిన ఒక కమిటీ కూడా ఉందని ఆ కమిటీలలో వారు సమస్యలపై చర్చించి అసెంబ్లీకి వారి తరఫునుంచి చర్చ విధానాలను తెలియజేయడం,పరిష్కారం మార్గాలను అన్వేషించి స్పీకర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా అసెంబ్లీలో చర్చించిన అంశం ను కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.న్యాయపరమైన వంటి సమస్యలపై ప్రభుత్వం ద్వారా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. లోకసభ స్పీకర్ ప్రతి లోక సభలో కూడా ప్రతి సమస్యపై కూడా ఒక ప్రత్యేకమైన చర్చ ఉండాలని ఆ రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల వాళ్ళు కూడా భాగస్వామ్యం కావాలని తెలియజేశారు.ఆ కమిటీ ద్వారా చర్చ జరిగిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు సరైనవి అయితే రాష్ట్ర అభివృద్ధికి సరైన నిర్ణయం చేయడమే ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.అసెంబ్లీలో వారం రోజులు పాటు చర్చలు కాకుండా సంవత్సరానికి 60 రోజులు చర్చలు జరిగేలా జరగాలని 60 రోజులు కూడా రాష్ట్రానికి సంబంధించిన సమస్యలు పరిష్కారం జరిగేలా ఉండాలని లోకసభ స్పీకర్ తెలిపారు అని అన్నారు.బాంబేలో ఈ మధ్యకాలంలో ఎస్టిమేట్ కమిటీ అలాగే ఎస్సీ ఎస్టీ లకు సంబంధించి సమావేశం కూడా జరిగిందని,అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మహిళ లకు సంబంధించిన కమిటీ ఏర్పాటు చేసే అవకాశం రావడం జరిగిందని తెలిపారు.మహిళా సాధికారత కమిటీలు తిరుపతి జిల్లాలో సెప్టెంబర్ 14,15 తేదీలలో మహిళా సాధికారత సంబంధించిన సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ కమిటీకి ప్రతి రాష్ట్రాన్ని కూడా ఐదు ఆరు మంది సభ్యులు హాజరు కావడం జరుగుతుందని తెలిపారు.వీరందరూ కూడా రెండు రోజులు వారి సమస్యల మీద సుదీర్ఘంగా చర్చించి ఆ రిపోర్టుని పార్లమెంట్,అసెంబ్లీ ద్వారా గాని చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అందులో భాగంగానే తిరుపతి జిల్లాలో వేదికగా మహిళా సాధికారత సంబంధించిన కాన్ఫరెన్స్ నిర్వహించడం అదృష్టంగా భావించడం జరుగుతుందని తెలిపారు.ఇది ఒక మంచి కార్యక్రమం అని మేము కార్యక్రమంలో భాగస్వామ్యం అవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమమును ఎక్కడా జరగని విధంగా కమిటీల వాళ్ళందరికీ అకామిడేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి మీ అందరి సహకారం కావాలని,మన ప్రాంతంలో ఏర్పాటు చేయడం ఇది ఒక మంచి అవకాశం అని ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు.ఈ సమావేశం అనంతరం కాన్ఫరెన్స్ కు హాజరైన వారికి శ్రీకాళహస్తి దైవ దర్శనం,శ్రీసిటీ,శ్రీహరికోట వంటి ప్రదేశాలలో సందర్శించడం జరుగుతుందని అన్నారు.మన రాష్ట్రంలో మహిళలకు సంబంధించిన కార్యక్రమాలు కూడా నిర్వహణ కూడా అదే రోజు ఉంటుందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ డిప్యూటి స్పీకర్ మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి,దేశ ప్రధానులు మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారని అన్నారు.మహిళల విషయంలో డ్వాక్రా వ్యవస్థ దేశ స్థాయిలో ఉన్నప్పటికీ మన రాష్ట్రంలో ఉన్నంత మహిళాభ్యుదయం ఇంకెక్కడా లేదని తెలిపారు.మహిళా సాధికారత కమిటీలు పార్లమెంట్ లో 31మంది ఉంటారని అలాగే ఒక రాష్ట్రానికి 6 మంది వరకు కమిటీ మెంబర్లు ఉంటారని,మన రాష్ట్రంలో ఈ సమావేశం నిర్వహించాలని అనుకున్నప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని సూచించారని తెలిపారు.ఈ సమావేశం తిరుపతిలో సెప్టెంబర్ 14,15 తేదీలలో నిర్వహించడం జరగనున్నదని మొదటిగా దైవ దర్శనాలతో మొదలై 14 న ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని సమావేశం అనంతరం కమిటీ వారికి చంద్రగిరి కోటలో సౌండ్ అండ్ లైట్ షో ప్రదర్శనకు చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తామని, అలాగే 15 వ తేది శ్రీకాళహస్తి ప్రసస్తిని, కళంకారీ కళల ప్రశస్తిని కూడా తెలియజేసేలా ఏర్పాట్లు చేయడానికి చర్యలు తీసుకుంటామని శ్రీకాళహస్తి శాసన సభ్యులు చెప్పారని తెలిపారు.ఈ పర్యటనను కమిటీ వారికి గుర్తు ఉండేలా ఏర్పాట్లు చేయాలనీ అన్నారు.ఈ సమావేశం నిర్వహణకు తిరిగి 15 రోజుల తరువాత మళ్ళీ సమావేశం నిర్వహించుకున్దామని తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతానికి జిల్లా కలెక్టర్, నగరపాలక కమిషనర్,ఇతర జిల్లా అధికారులు కృషి చేయాలని కోరారు.జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ... సెప్టెంబర్ 14,15 తేదీలలో జరిగే జాతీయ మహిళా సాధికారత కాన్ఫెరెన్స్ కు లైజన్ ఆఫీసర్ ల ఏర్పాటు,భద్రత, వసతి,సమావేశ వేదిక సంబందించిన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కాన్ఫెరెన్స్ విజయవంతం అయ్యేలా విధులు కేటాయించిన అధికారులు పనిచేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తిరుపతి జిల్లా 34 మండలాలు 7 మున్సిపాలిటీలు,నాలుగు రెవెన్యూ డివిజన్ల కలిగి ఉందని స్పీకర్ కు తెలియజేశారు.జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ కు సంభందించిన ఆజెండ్ ను సంబంధిత అధికారులతో కలిసి తయారు చేయడం జరిగిందని తెలిపారు.కాన్ఫరెన్స్ కు సమావేశం అయ్యే అతిధులకు స్వామివారి దర్శనం,సమావేశ వేదిక, అకామిడేషన్,బోజన వసతి,రవాణా,భద్రత ఏర్పాట్ల పై ప్రణాళిక బద్దంగా ప్లాన్ చేయడం జరిగిందని తెలిపారు. 14,15 తేదీలలో రెండు రోజులు కాన్ఫెరెన్స్ ఉందని వివిధ హోటల్ లలో అధితులకు బస ఏర్పాటు చేయడంతో పాటు,అన్ని ప్రదేశాలలో భద్రతా కట్టుదిట్టంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడం జరుగుతుందని,కాన్ఫెరెన్స్ కు లైజన్ అధికారులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.రెండు రోజుల కాన్ఫెరెన్స్ అనంతరం 16 వ తేదీన అతిథులు శ్రీసిటీ,శ్రీహరికోట తదితర ప్రాంతాలలో పర్యటించేలా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి,డిఆర్ఓ నరసింహులు,తిరుపతి, శ్రీకాళహస్తి,సూళ్లూరుపేట, ఎల్.ఎల్.ఎ లు ఆరణి శ్రీనివాసులు,బొజ్జల సుదీర్ రెడ్డి,నెలవెల విజయశ్రీ, గూడూరు సూళ్ళూరుపేట ఆర్డిఓలు రామ్మోహన్,భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి,తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, అడిషినల్ ఎస్.పి.రవిమనోహరాచారి,శాప్ చైర్మన్ రవి నాయుడు,గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ,రాష్ట్ర యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదా శివం, హస్త కళా కార్పోరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## రోహిత్, కోహ్లీ 2027 వరల్డ్ కప్ వరకు ఆడటం కష్టమే..



ఇండియన్ క్రికెట్ లెజెండ్స్ రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ ఇద్దరూ టెస్టులు, టి20లకు రిటైర్మెంట్ ప్రకటించారు. ఇప్పుడు కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. 2027 వన్డే వరల్డ్ కప్ ( వరకు వీరిద్దరూ వన్డేలు ఆడే అవకాశం ఉంది. అయితే భారత్ మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ మాత్రం అది కష్టమని చెబుతున్నాడు.

2023లో రోహిత్ కెప్టెన్సీలో ఇండియా వరల్డ్ కప్ ఫైనల్ చేరింది. కానీ మరో కప్పు గెలిచే అవకాశాన్ని చేజార్చుకుంది. ఆ తర్వాత భారత్ 2024 %ు%20 వరల్డ్ కప్ గెలిచింది. వెంటనే రోహిత్, కోహ్లీ షార్ట్ ఫార్మాట్‌కి రిటైర్మెంట్ ఇచ్చేశారు. ఇటీవలే టెస్టుల నుంచి కూడా తప్పుకొన్నారు. ఇద్దరూ వన్డే వరల్డ్ కప్‌పై ఫోకస్ పెట్టారు. అయితే ఇతర ఫార్మాట్లలో ఆడకుండానే అత్యుత్తమ ఫామ్‌లో ఉండటం కష్టమని హర్భజన్ అంటున్నాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇద్దరూ దక్షిణాఫ్రికాలో జరగబోయే 2027 వన్డే ప్రపంచ కప్ వరకు క్రికెట్ ఆడాలనుకుంటున్నారు. వాస్తవానికి ఇద్దరికీ 2023 వన్డే ప్రపంచ కప్ చాలా మెమరబుల్. బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించారు. లీగ్ స్టేజ్‌లో, సెమీ ఫైనల్స్‌లో ఓటమి అనేదే లేకుండా అన్‌బీటెన్‌గా ఇండియా ఫైనల్ చేరింది. కానీ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో అనూహ్యంగా ఓడిపోయింది. ఈ ఓటమి భారత్ ప్లేయర్స్‌ని, ఫ్యాన్స్‌ని తీవ్రంగా కలచివేసింది. దీంతో కోహ్లీ, రోహిత్ ఇండియాకు మరో వరల్డ్ కప్ అందించాని బలంగా నిర్ణయించుకున్నారు. 2027లో ట్రోఫీ గెలవాలని పట్టుదలతో ఉన్నారు. భారత మాజీ స్పిన్నర్, ప్రపంచ కప్ విజేత హర్భజన్ సింగ్ తన యూట్యూబ్ ఛానల్‌లో కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ ప్లాన్స్ గురించి తన ఆలోచనలు షేర్ చేసుకున్నాడు. వీరిద్దరూ టి20లు, లేదా టెస్టలలో యాక్టివ్‌గా లేరు కాబట్టి, 2027 ప్రపంచ కప్‌లో ఆడటానికి ఇబ్బంది పడవచ్చని అభిప్రాయపడ్డాడు. రెండు ఫార్మాట్‌ల నుంచి వైదొలగడం వల్ల మ్యాచ్ ప్రాక్టీస్ తగ్గవచ్చని, షార్ప్‌గా ఉండటం, అత్యున్నత స్థాయిలో పోటీ పడటం కష్టమవుతుందని చెప్పాడు. 'వారు ఇతర ఫార్మాట్లు ఆడటం లేదు. మీకు ఎంత కమిట్‌మెంట్ ఉన్నా లేదా మీరు ఎంత గొప్పవారైనా, ఎవరికైనా చాలా కష్టం అవుతుంది. కంటిన్యూగా గేమ్ ఆడకపోతే వెనుకబడిపోతారు' అని హర్భజన్ వివరించాడు. ఈ విషయాన్ని వివరించడానికి, హర్భజన్ కోహ్లీ, రోహిత్ శర్మ పరిస్థితిని మరొక భారత క్రికెట్ లెజెండ్ ఎంఎస్ ధోనితో పోల్చాడు. 2019 ప్రపంచ కప్ తర్వాత ధోని అంతర్జాతీయ క్రికెట్ నుంచి డి రిటైర్ అయ్యాడు. కానీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (లో ఆడటం కొనసాగించాడు. అయితే ధోని ఇటీవల %ఖూా% సీజన్లలో బ్యాటింగ్‌లో పెద్దగా సక్సెస్ కాకపోవడాన్ని గుర్తు చేశాడు. ధోని ఫామ్ తగ్గుతూ వస్తోందని తెలిపాడు. 'ధోని ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో ఆడటం మనం చూశాం. గత మూడు సీజన్లలో అతని పర్ఫార్మెన్స్ చూడండి. ఆరు సంవత్సరాల క్రితం ఇండియాకి రెగ్యులర్‌గా ఆడుతున్నప్పుడు ధోనికి, ఇప్పటి ధోనికి మీకు స్పష్టంగా తేడా తెలుస్తుంది.' అని వివరించాడు. 2025 అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే మూడు మ్యాచ్‌ల సిరీస్ కోసం కోహ్లీ, రోహిత్ వన్డే జట్టులోకి తిరిగి రానున్నారు. ఇండియా టాప్ ఆర్డర్‌కు స్థిరత్వం, బలాన్ని తెస్తారు. వరల్డ్ కప్ వరకు ఫ్యాన్స్‌కి వన్డేల్లో మాత్రమే కనిపిస్తారు.

## రసెల్‌కు ప్రత్యేక గౌరవం



వెస్టిండీస్ స్టార్ ఆల్?రౌండర్ 37ఏళ్ల అండ్రూ రసెల్ తన ఇంటర్నేషనల్ కెరీర్?లో చివరి మ్యాచ్ ఆడేశాడు. ఆస్ట్రేలియాతో ఐదు టీ20 సిరీస్?లో భాగంగా తాజాగా జరిగిన రెండో మ్యాచ్?తో రసెల్ అంతర్జాతీయ కెరీర్ ముగిసింది. కాగా, స్వదేశంలో జరిగే ఆస్ట్రేలియా సిరీస్?లో రెండు మ్యాచ్?ల తర్వాత కెరీర్ ముగించనున్నట్లు రసెల్ ఇటీవలే ప్రకటన చేశాడు. ఇక తాజా మ్యాచ్?తో రసెల్ 15ఏళ్ల కెరీర్?కు ఎండ్ కార్డ్ పడింది. ఈ మ్యాచ్? ఆరంభానికి ముందు వెస్టిండీస్-ఆస్ట్రేలియా ఆటగాళ్లు రస్సేల్?కు మైదానంలో ఇరువైపులా నిలబడి చప్పట్లతో స్వాగతం పలికారు. అందరికీ అభివాదం చేసుకుంటూ రసెల్ గ్రౌండ్?లోకి వచ్చాడు. అతడికి గోల్డెన్ బ్యాట్ బహుకరించారు. మ్యాచ్ అనంతరం రసెల్ భావోద్వేగానికి లోనయ్యాడు. తనకు ఈ అవకాశం ఇచ్చిన విండీస్ క్రికెట్ బోర్డ్, అభిమానులకు థాంక్స్ చెప్పాడు. 'ఈ అవకాశం వెస్టిండీస్ క్రికెట్ బోర్డుకు నేను కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. సొంత (విండీస్) ప్రేక్షకుల ముందు చివరి మ్యాచ్ ఆడటం చాలా ఆనందంగా ఉంది. వెస్టిండీస్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తూ అనేక మ్యాచ్?లు ఆడటం సంతోషంగా ఉంది. జట్టు భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నా. నాకు ఇన్నేళ్ల కెరీర్?లో మద్దతుగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు' అని రసెల్ అన్నాడు. కెరీర్?లో చివరి మ్యాచ్?లోనూ రసెల్ ఫైర్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ మ్యాచ్?లో ఏడో స్థానంలో బ్యాటింగ్?కు వచ్చి రసెల్ రఫ్ఫాడించాడు. 15 బంతుల్లోనే 240 స్ట్రైక్ రేట్?తో 36 పరుగులు చేశాడు. ఇందులో 2 ఫోర్లు, 4 సిక్స్?లు ఉ ండడం విశేషం. దీంతో విండీస్ 20 ఓవర్లలో 172 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో ఆసీస్ ఈ లక్ష్యాన్ని 15.2 ఓవర్లలోనే రెండే వికెట్లు కోల్పోయి అందుకుంది. జోష్ ఇంగ్లిష్ (78 పరుగులు), కామెరూన్ గ్రీన్ (56) అదరగొట్టారు. 2010లో రసెల్ టెస్టు మ్యాచ్?తో అంతర్జాతీయ కెరీర్ ప్రారంభించాడు. శ్రీలంకతో అరంగేట్రం చేశాడు. అయితే రసెల్?కు అదే తొలి, ఆఖరి టెస్టు మ్యాచ్ అయ్యింది. ఎక్కువగా టీ20, వన్డేల్లోనే ఆడాడు. 86 %ు%20 మ్యాచ్?లలో వెస్టిండీస్?కు ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో 1122 పరుగులు చేశాడు. అలాగే 61 వికెట్లు పడగొట్టాడు. ఇక 56 వన్డేలు ఆడిన రసెల్ 1034 రన్స్ చేశాడు. 70 వికెట్లు కూల్చాడు. కాగా, వెస్టిండీస్ 2012, 2016లో టీ20 వరల్డ్?కప్ ఛాంపియన్?గా నిలిచింది. ఈ రెండు ప్రపంచకప్ జట్లలో రసెల్ సభ్యుడు.

## మూడో మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై విజయం

### వన్డే సిరీస్ భారత మహిళల జట్టు సొంతం



ఇంగ్లాండ్?తో జరిగిన వన్డే సిరీస్?లో భారత మహిళల జట్టు అదరగొట్టింది. సిరీస్?ను 2-1 తేడాతో కైవసం చేసుకుంది. అయితే ఇంగ్లాండ్?లో తొలిసారిగా టీ20 సిరీస్?ను సొంతం చేసుకున్న టీమ్?ఇండియా అమ్మాయిలు ఇప్పుడు వన్డే ఫార్మాట్?లో కూడా అదరగొట్టారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, క్రాంతి గౌడ్ జట్టును విజయతీరాలకు చేర్చారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (102బీ 84 బంతుల్లో 14ఐ4) మెరుపు శతకానికి క్రాంతి గౌడ్ (6/52) సూపర్ బౌలింగ్ తోడవడంతో మంగళవారం

చివరిదైన మూడో మ్యాచ్‌లో భారత్ 13 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌పై విజయం సాధించింది. తొలుత భారత్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా.. ఓపెనర్లు స్మృతి మంధాన (45), ప్రతీక రావల్ (26) తొలి వికెట్‌కు 64 పరుగులు జోడించారు. ఇద్దరూ కొద్ది తేడాలో ఔటయ్యారు. అయితే హర్మన్‌ప్రీత్ కీలక ఇన్నింగ్స్ ఆడింది. హర్లీన్ డియోల్ (45)తో మూడో వికెట్‌కు 81 పరుగులు జోడించిన ఆమె, జెమీమాతో నాలుగో వికెట్‌కు 77 బంతుల్లోనే 110 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. అర్ధశతకం కోసం 54 బంతులు ఆడిన హర్మన్‌ప్రీత్ కౌర్?, మరో 28 బంతుల్లోనే శతకాన్నందుకోవడం విశేషం. ఆమె 49వ ఓవర్లో వెనుదిరిగింది. ఆఖర్లో రిచా ఘోష్ (38 నాటౌట్‌బీ 18 బంతుల్లో 3ఐ4, 2ఐ6) చెలరేగింది. హర్మన్‌ప్రీత్‌తో పాటు జెమీమా రోడ్రిగ్స్ (50బీ 45 బంతుల్లో 7ఐ4) మెరవడంతో మొదట భారత్ 5 వికెట్ల నష్టానికి 318 పరుగులు చేసింది. ఆ తర్వాత ఛేదనలో ఇంగ్లాండ్ 49.5 ఓవర్లలో 305 పరుగులకు ఆలౌటైంది. క్రాంతి గౌడ్ అద్భుత బౌలింగ్‌తో ఆ జట్టుకు చుక్కలు చూపించింది. శ్రీ చరణి రెండు వికెట్లు పడగొట్టి రాణించింది. నాట్ సీవర్ (98బీ 105 బంతుల్లో 11ఐ4) గొప్పగా ఆడినా కానీ లాభం లేకుండా పోయింది. ఎమ్మా లాంబ్ (68), అలిస్ (44) రాణించినా ఇంగ్లాండ్ గెలవలేకపోయింది. అలా మూడు వన్డేల సిరీస్‌ను 2-1 తేడాతో ఓడిపోయింది.

## ముగింపు అంచున రోహిత్ శర్మ కెరీర్



ఐసీసీ టీ20 ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీలలో భారత క్రికెట్ జట్టును విజయపథంలో నడిపించిన కెప్టెన్ రోహిత్ శర్మ కెరీర్ ముగింపు అంచున ఉంది. 38 ఏళ్ల రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌తో పాటు టీ20 నుంచి కూడా రిటైర్ అయ్యాడని తెలిసిందే. ఇప్పుడు అతను వన్డేల్లో మాత్రమే ఆడుతున్నట్లు కనిపిస్తోంది. కానీ, ఈ సంవత్సరం టీమిండియా చాలా తక్కువ వన్డే మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అందువల్ల, గౌతమ్ గంభీర్ సన్నిహితుడు రోహిత్ ఫామ్‌పై చాలా ప్రభావం చూపుతుంది. ఇటీవల, భారత జట్టు అనుభవజ్ఞుడైన ఆటగాడు హర్భజన్ సింగ్ కూడా దీని గురించి మాట్లాడాడు. 2027 ఇంకా చాలా దూరంలో ఉందని అతను తన యూట్యూబ్ ఛానెల్‌లో చెప్పుకొచ్చాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇతర ఫార్మాట్లలో ఆడటం లేదు. అయితే, స్థిరంగా క్రికెట్ ఆడకపోతే, ఆట ముందుకు సాగదు. ధోని ఐపీఎల్‌లో ఆడుతున్నా.. గత మూడు సంవత్సరాలుగా అతని ప్రదర్శన గతంలో ఉన్నంతగా లేదు. ఇప్పుడు రోహిత్, కోహ్లీల పరిస్థితి కూడా ఇలాగే మారింది. భారత జట్టు అనుభవజ్ఞుడైన ఆటగాడు రోహిత్ శర్మ భవిష్యత్తు కెరీర్ గురించి అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రోహిత్ శర్మ వయసు ప్రస్తుతం 38 సంవత్సరాలు. అతను వన్డే ప్రపంచ కప్ ఆడే సమయానికి అతనికి 40 సంవత్సరాలు ఉంటుంది. ప్రస్తుతం అతని ఫిట్‌నెస్‌పై చాలా ప్రశ్నలు తలెత్తాయి. కాబట్టి, ఇటువంటి పరిస్థితిలో, అతని బరువు, ఫిట్‌నెస్ కారణంగా అతని పునరాగమనం కష్టంగా అనిపిస్తుంది. హిట్‌మ్యాన్ బ్యాట్ పరుగులు రాబట్టడంలో తరుచుగా విఫలమవుతూనే ఉంది. ఇలాంటి బ్యాటింగ్ కారణంగా, అతను కొన్నిసార్లు జట్టుకు భారంగా మారుతున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, గౌతమ్ గంభీర్ కూడా లయలో లేకుండా జట్టులోకి తిరిగి రావడానికి అతనికి అవకాశం ఇవ్వలేడనేది పెద్ద ప్రశ్నగా మారింది. వీటన్నిటిలో అతి ముఖ్యమైన కారణం మైదానం నుంచి దూరంగా ఉండడం. వాస్తవానికి, భారత జట్టు రాబోయే కాలంలో తక్కువ వన్డే సిరీస్‌లు ఆడవలసి ఉంటుంది. ఇటువంటి పరిస్థితిలో, రోహిత్ శర్మ మైదానానికి దూరంగా ఉంటాడు. ఇది ఆటగాడి ఆటను ప్రభావితం చేస్తుంది.

## పలు మార్పులతో బరిలోకి దిగనున్న ఇరుజట్లు

ఇంగ్లాండ్ తో మాంచెస్టర్ లోని ఓల్డ్ ట్రాఫోర్డు వేదికగా జరుగుతున్న నాలుగో టెస్టులో భారత్ తొలుత బ్యాటింగ్ చేయనుంది. బుధవారం ప్రారంభమైన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ బౌలింగ్ ఎంచుకున్నాడు. కీలకమైన ఈ మ్యాచ్ కోసం ఇరుజట్లు మార్పులు చేశాయి. ముఖ్యంగా ఇండియా గాయపడిన తెలుగు కుర్రాడు, పేస్ ఆల్ రౌండర్ నితీశ్ రెడ్డి స్థానంలో మరో ప్లేయర్ శార్దూల్ ఠాకూర్ ను జట్టులోకి తీసుకుంది. ఇక స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఈ మ్యాచ్ లో ఆడనున్నాడు. 24 ఏళ్ల కుర్ర పేసర్ అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం చేయనున్నాడు. అలాగే వెటరన్ ప్లేయర్ కరుణ్ నాయర్ స్థానంలో లెఫ్టాండర్ సాయి సుదర్శన్ ను జట్టులోకి తీసుకున్నాడు. ఇంగ్లాండ్ బౌలింగ్ లో ఒక మార్పు చేసింది. గాయపడిన షోయబ్ బషీర్ స్థానంలో లియామ్ డాసన్ ను జట్టులోకి తీసుకుంది. ఇక ఈ వేదిక స్వింగ్ బౌలింగ్ కు అనుకూలంగా ఉండటంతో అటు బ్యాట్ కు ఇటు బంతికి సమతూకం ఉండనుందని తెలుస్తోంది. ఈ వేదికపై ఇండియా ఎప్పుడూ గెలవకపోవడంతో.. ఈసారి లెక్క సరి చేయాలని భావిస్తోంది. ఇక గెలుపే టార్గెట్ గా బరిలోకి దిగిన ఈ మ్యాచ్ లో కొన్ని మార్పులతో భారత్ ఆశ్చర్యపర్చింది. ముఖ్యంగా వెటరన్ కరుణ్ స్థానంలో సాయి సుదర్శన్ ను జట్టులోకి తీసుకుంది. అనుభవం కంటే కూడా ఫామ్ నే దృష్టిలో పెట్టుకుని టీమ్ మేనేజ్మెంట్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఉంది. ఇప్పటికే మూడు టెస్టులు ఆడిన కరుణ్.. కంబ్యాక్ లో అంతగా ఆకట్టుకోలేదు. ఆరు ఇన్నింగ్స్ లలో కలిపి 131 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో సుదర్శన్ ను జట్టులోకి తీసుకుంది. మరోవైపు శార్దూల్ ను తీసుకుని ఆశ్చర్యానికి గురి చేసింది. నితీశ్ బ్యాటింగ్ ఆల్ రౌండర్ కాగా, శార్దూల్ బౌలింగ్ ఆల్ రౌండర్. తొలి టెస్టులో తను విఫలం కాగా, ఈ మ్యాచ్ లో ఆకట్టుకోవాలని టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది. ఇక కెప్టెన్ గా ఈ సిరీస్ లోనే బాధ్యతలు తీసుకున్న శుభమాన్ గిల్.. ఈ మ్యాచ్ లోనూ టాస్ గెలవలేదు. వరుసగా నాలుగోసారి కూడా టాస్ ఓడిపోయాడు. మరోవైపు టాస్ గెలిచిన స్టోక్స్ .. మరింత ఆత్మవిశ్వాసంతో బౌలింగ్ తీసుకున్నాడు. ఈ వేదికపై ఫస్ట్ బౌలింగ్ చేసిన రికార్డు లేకపోయినప్పటికీ, తమ జట్టుపై ఉన్న విశ్వాసంతో ఈ నిర్ణయాన్ని తీసుకున్నాడు. తొలి రోజు క్లౌడ్ కవర్ ఉండటంతోపాటు పిచ్ కాస్త బౌలర్లకు సహకరిస్తుండటంతో స్టోక్స్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ మ్యాచ్ ద్వారా అనుల్ కాంబోజ్ అరంగేట్రం చేశాడు. చివరిసారి ఈ వేదికలో దిగ్గజం అనిల్ కుంబ్లే అరంగేట్రం చేయగా.. ఇప్పుడే అదే ఇన్షియల్ (ఏకే) గల కాంబోజ్ కూడా డెబ్యూ చేయడం విశేషం. మరో వైపు



అంతర్జాతీయ క్రికెట్లో ఒక ఇన్నింగ్స్ లో పదికి పది వికెట్లను కుంబ్లే తీయగా, డొమెస్టిక్ లో కాంబోజ్ ఒక ఇన్నింగ్స్ లో పదికి పది వికెట్లు తీయడం విశేషం. తను కూడా కుంబ్లేలాగా రాణించాలని టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది.

## జాతీయ క్రీడా పాలన బిల్లు పరిధిలోకి బీసీసీఐ!

ఇంతకాలం స్వతంత్రంగా వ్యవహరిస్తూ వస్తున్న భారత క్రికెట్ నియంత్రణ మండలిఇకపై జాతీయ క్రీడా పాలన బిల్లు, 2025 పరిధిలోకి రానుంది. బుధవారం పార్లమెంటులో కేంద్ర సర్కారు జాతీయ క్రీడా పాలన బిల్లును ప్రవేశపెట్టనుంది. బీసీసీఐ ప్రభుత్వ నిధులపై ఆధారపడనప్పటికీ జాతీయ క్రీడా బోర్డు నుంచి గుర్తింపు పొందాల్సి ఉంటుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ చేరనున్న నేపథ్యంలో, ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ బోర్డులో పారదర్శకత, అథ్లెట్-కేంద్రీకృత సంస్కరణలు, జవాబుదారీతనాన్ని తీసుకురావడానికి ఈ బిల్లు మార్గం సుగమం చేస్తుంది. ఆర్థికంగా స్వతంత్రంగా ఉన్నప్పటికీ బీసీసీఐ "జాతీయ క్రీడా సమాఖ్య( %చీూఖీ%)"గా గుర్తింపు పొందుతుంది. దీనితో ఇది ఇతర గుర్తింపు పొందిన సమాఖ్యల వలె అదే నియమాలు, పాలనా ప్రమాణాలు, వివాద పరిష్కార యంత్రాంగాలకు లోబడి ఉంటుంది. ఈ బిల్లు చట్టంగా మారిన తర్వాత బీసీసీఐతో సహా అన్ని %చీూఖీ%లు దేశ చట్టానికి కట్టుబడి ఉండాలి. వివాదాలు తలెత్తిన సమయంలో బీసీసీఐ జాతీయ క్రీడా ట్రైబ్యునల్ పరిధిలోకి వస్తుంది. బీసీసీఐతో సహా అన్ని జాతీయ క్రీడా సమాఖ్యల ఎన్నికల నుంచి ఎంపికల వరకు వివాద పరిష్కార సంస్థగా ట్రైబ్యునల్ పని చేస్తుంది.

## టీమిండియా సరికొత్త రికార్డ్

### తొలిసారి ఐదుగురు లెఫ్టార్మ్ బ్యాటర్లతో బరిలోకి

### 93 ఏళ్లలో ఇదే తొలిసారి..!

ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో టీమిండియా సరికొత్త రికార్డ్‌ను నమోదు చేసింది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో తొలిసారి ఐదుగురు లెఫ్టార్మ్ బ్యాటర్లతో బరిలోకి దిగింది. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా బుధవారం మాంచెస్టర్ వేదికగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టీమిండియా టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. వరుసగా నాలుగో టెస్ట్‌లోనూ శుభ్‌మన్ గిల్ టాస్ గెలవలేదు. ఈ మ్యాచ్‌కు టీమిండియా మూడు మార్పులతో బరిలోకి దిగింది. వరుసగా మూడు టెస్ట్‌ల్లో విఫలమైన కరుణ్ నాయర్‌పై వేటు వేసిన టీమిండియా.. సాయి సుదర్శన్‌ను జట్టులోకి తీసుకుంది. గాయాలతో జట్టుకు దూరమైన ఆకాష్ దీప్, నితీష్ కుమార్ రెడ్డి స్థానాలను అన్షూల్ కంబోజ్, శార్దూల్ ఠాకూర్‌లతో భర్తీ చేసింది. దాంతో టీమిండియా సరికొత్త చరిత్రను లిఖించింది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇప్పటి వరకు 592 టెస్ట్ మ్యాచ్‌లు ఆడింది. ఇందులో ఒక్క మ్యాచ్‌లో కూడా భారత్ ఐదుగురు లెఫ్టార్మ్ బ్యాటర్లతో బరిలోకి దిగలేదు. ఇప్పటి వరకు భారత్ గరిష్టంగా నలుగురు ఎడమచేతి వాటం బ్యాటర్లతోనే ఆడింది. తాజా మ్యాచ్‌లో మాత్రం యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ రూపంలో ఐదుగురు లెఫ్టార్మ్ బ్యాటర్లతో బరిలోకి దిగింది. కరుణ్ నాయర్ స్థానంలో సాయి సుదర్శన్ బరిలోకి దిగడంతో టీమిండియా ఈ ఫీట్ సాధించింది. లార్డ్స్ టెస్ట్‌లో గాయపడిన రిషభ్ పంత్.. ఈ మ్యాచ్‌కు దూరంగా ఉంటాడని ప్రచారం జరిగినా అతను పూర్తి ఫిట్‌నెస్ సాధించి బరిలోకి దిగాడు. ఈ సిరీస్‌లో రిషభ్ పంత్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. 6 ఇన్నింగ్స్‌ల్లో 425 పరుగులు చేశాడు. తొలి టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో పంత్ శతకాలు(134, 118) బాదాడు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్.. 120 పరుగులకు రెండు వికెట్లు కోల్పోయింది. ఓపెనర్లు కేఎల్ రాహుల్(98 బంతుల్లో 4 ఫోర్లతో 46), యశస్వి జైస్వాల్(107 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 58) శుభారంభం అందించి వెనుదిరిగారు. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో కేఎల్ రాహుల్ ఔటవ్వగా.. హాఫ్ సెంచరీ పూర్తి చేసిన యశస్వి జైస్వాల్‌ను లియామ్ డాసన్ పెవిలియన్ చేర్చాడు. 8 ఏళ్ల తర్వాత అంతర్జాతీయ టెస్ట్‌ల్లోకి రీఎంట్రీ ఇచ్చిన డాసన్.. తాను వేసిన రెండో ఓవర్ తొలి బంతికే వికెట్ తీసాడు. ప్రస్తుతం క్రీజులో శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ ఉన్నారు.



# ఊపిరితిత్తుల ఆరోగ్యంగా ఉండాలంటే ఈ ఆహారాల్లో రోజుకు ఏదో ఒక్కటి తినండి చాలు..:



పెరుగుతున్న పర్యావరణ కాలుష్యం మరియు ధూమపానం చేసేవారి సంఖ్య గణనీయంగా పెరిగినందున, ఊపిరితిత్తుల ఆరోగ్యం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మీరు ధూమపానం చేయకపోయినా, వివిధ కారణాల వల్ల వాయు కాలుష్యం అనేక రెట్లు పెరుగుదల ఊపిరితిత్తులకు తీవ్రమైన ముప్పుగా ఉంటుంది, ఇది తీవ్రమైన శ్వాసకోశ సమస్యలకు దారితీస్తుంది. శరీరం కలుషితమైన గాలికి గురైన తర్వాత, ఆక్సిజన్‌తో పాటు చాలా విషపదార్థాలు మరియు ఇతర హానికరమైన వాయువులను పీల్చుకుంటారు. ఇది ఊపిరితిత్తుల చుట్టూ శ్లేష్మం అభివృద్ధి చేస్తుంది, దాంతో శ్వాసలో భారము మరియు చిరాకు అనుభూతిని ఇస్తుంది. ఈ శ్లేష్మం శ్వాసకోశ ఆరోగ్యాన్ని మరింత దిగజార్చే వ్యాధికారక మరియు సూక్ష్మజీవులను పట్టుకునే అవకాశం ఉంది. ఆరోగ్యకరమైన శరీరం మరియు మంచి ఆరోగ్యం కోసం స్పష్టమైన, శ్లేష్మం లేని ఊపిరితిత్తులు మరియు వాయుమార్గాల ద్వారా ప్రారంభించబడే ఆరోగ్యకరమైన శ్వాసకోశ వ్యవస్థను కలిగి ఉండటం చాలా ముఖ్యం. కలుషితమైన గాలి మరియు టాక్సిన్స్‌కు గురికావడం వల్ల గుండె మరియు ఊపిరితిత్తులపై ఒత్తిడి పెరుగుతుంది, ఇది శరీరంలో ఆక్సిజన్ సరఫరాను మరింత ప్రభావితం చేస్తుంది, దాంతో హృదయ సంబంధ వ్యాధులు మరియు శ్వాసకోశ రుగ్మతలకు గురయ్యేలా చేస్తుంది,ఇంకా ఇది మిమ్మల్ని ఉబ్బసం, బ్రోన్కైటిస్ మరియు కొన్ని రకాల క్యాన్సర్లు కూడా గురిచేస్తుంది. ఊఖఆ, తీవ్రమైన వాయుమార్గ రుగ్మత, వృద్ధులలో మరణానికి రెండవ అత్యంత సాధారణ కారణం. గుండె జబ్బులు, ఉబ్బసం, వృద్ధులు మరియు గర్భిణీ స్త్రీలకు కాలుష్యానికి గురికాకుండా ఉండటం చాలా అవసరం. నగరంలోని ఎంత జాగ్రత్తగా నివసించేవారైనా ఇప్పటికే కాలుష్య ముసుగులు ధరించి ఉన్నారు, ఇంటి లోపలే ఉండడం మరియు ఎయిర్ ప్యూరిఫైయర్లను ఉపయోగించడం వంటి కొన్ని నివారణ చర్యలను అవలంబిస్తుండగా, గాలిలోని టాక్సిన్స్‌తో పోరాడటానికి మరొక సమర్థవంతమైన మరియు సులభమైన పద్ధతి అనుసరించవచ్చు.కాలుష్యం యొక్క హానికరమైన ప్రభావాలను సమతుల్యం చేయడంలో మరియు ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచడంలో ఆహారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వాస్తవానికి, మీ రోజువారీ ఆహారంలో ఈ ఆహారాలను చేర్చడం ద్వారా ఊపిరితిత్తుల నుండి టాక్సిన్స్ (విషాన్ని) ఫిల్టర్ చేయడానికి సహాయపడుతుంది. మన శరీరంలో ఊపిరితిత్తులు అత్యంత ముఖ్యమైన అవయవం. కాబ్టి వాటి రక్షించుకోవడానికి మనం చేయగలిగినదంతా చేయాలి.ఈ వ్యాసంలో, ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచే కొన్ని ఆహార పదార్థాలను మనం చూడబోతున్నాం. ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి మరియు వాయు కాలుష్యం మరియు ధూమపానం ప్రభావాల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి ఈ ఆహారాలను ప్రతిరోజూ ఆహారంలో చేర్చుకోవాలి. మీ ఊపిరితిత్తులను సహజంగా శుభ్రపరచడంలో మీకు సహాయపడే 9 ఆహారాల జాబితా ఇక్కడ ఉ



ంది..గ్రీన్ టీగ్రీన్ టీధూమపానం ద్వారా పొగ పీల్చడం వల్ల ఊపిరితిత్తులు ఇన్ఫ్లమేషన్ కు గురి కావడం చాలా సహజం. గ్రీన్ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు పొగను లోపలికి పీల్చడం వల్ల ఊపిరితిత్తులు పాడకుండా కాపాడటానికి ఈ గ్రీన్ టా సహాయపడుతుంది. నీళ్ళునీళ్ళు

నీటి కంటే ఏది మంచిది? మీ శరీరం చక్కగా పనిచేయడానికి నీరు ఉత్తమ మార్గం, ఆరోగ్యానికి సంబంధించిన అన్ని సమస్యలకు ఒక నివారణ నీరు తీసుకోవడం. ఈ పర్యావరణ పరిస్థితులలో నీరు మరియు ద్రవాలు తీసుకోవడం గతంలో కంటే ఇప్పుడు చాలా అవసరం. శరీరం నుండి అన్ని విషపదార్థాలను సహజంగా బయటకు పంపబడానికి నీరు త్యంత ప్రభావవంతమైన సాధనం. కాబట్టి రోజూ ఆరు నుంచి ఎనిమిది గ్లాసుల నీరు త్రాగాలి.



పసుపుపసుపుపసుపు చాలాకాలంగా వైద్యంలో ఉపయోగించబడింది. దానిలోని అన్ని ఔషధ లక్షణాలకు కారణం కర్కుమిన్. దీని యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు క్యాన్సర్‌కు వ్యతిరేకంగా ప్రభావవంతంగా ఉంటాయి, పసుపు జలుబు మరియు దగ్గుకు ప్రభావవంతమైన చికిత్స, ప్రధానంగా దాని శోథ నిరోధక లక్షణాల వల్ల. పసుపు తీసుకోవడం వల్ల ఊపిరితిత్తులలోని మంటను తగ్గించడానికి సహాయపడుతుంది మరియు ఊపిరితిత్తుల్లో శ్లేష్మం ఏర్పడకుండా విచ్ఛిన్నం చేస్తుంది.అల్లంఅల్లంఅల్లం చాలా నమ్మదగిన ఇంటి నివారణ. ఈ అల్లం ఉబ్బసం, జలుబు మరియు రక్తపోటును నియంత్రిస్తుంది. మీ ఊపిరితిత్తులను శుభ్రంగా ఉంచడానికి, ఊపిరితిత్తుల చుట్టూ ఏర్పడిన శ్లేష్మాన్ని విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది మరియు సులభంగా శ్వాస తీసుకోవడానికి సహాయపడుతుంది. ఇది వాయుమార్గాలు మరియు శ్వాస మార్గాలలో మంటను కూడా తగ్గిస్తుంది.యాపిల్స్

యాపిల్స్‌రోజుకు ఒక్క యాపిల్ తింటే డాక్టర్ అవసరం ఉండదు., అది నిజం చేయడానికి మరోసారి ఈ లిస్ట్ లోనికి వచ్చింది. ఆపిల్‌లో విటమిన్ సి, ఇ, బీటా కెరోటిన్, యాంటీ-ఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉన్న యాపిల్ ను మీ ఆహారంలో చేర్చడం గతంలో కంటే ఇప్పుడు చాలా అవసరం, ఎందుకంటే ఇది ఊపిరితిత్తుల వాపు తగ్గించడంలో సహాయపడుతుంది మరియు ఇతర హృదయ సంబంధ వ్యాధులను కూడా దూరంగా ఉంచుతుంది.టమోటోలుటమోటోలుటమోటోలు మన రోజువారీ ఆహారాల్లో తప్పనిసరిగా ఉపయోగించే కూరగాయ, అంతే కాదు, ఇది ఊపిరితిత్తుల ఆరోగ్యానికి గొప్పది, ఎందుకంటే వీటిలో ఉండే అనేక అంశాలు ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. టొమాటాలు శ్వాసకోశ వాయుమార్గాలలో శుభ్రం చేయడానికి కూడా సహాయపడుతుంది, తద్వారా, ఉబ్బసం మరియు ఇతర శ్వాసకోశ రుగ్మతలు వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.


బెల్లంబెల్లంగాలిలో ఉన్న విషవాయువులను విషపదార్థాలను ఎదుర్కోవటానికి బెల్లం యుగయుగాలుగా ఉపయోగిస్తున్నారు. ప్రమాదకర పరిశ్రమలలో పనిచేసే వారికి అక్కడ వాతావరణంలో కాలుష్యాన్ని ఎదుర్కోవడం కోసమని ప్రతి రోజూ వారికి కొద్దిగా బెల్లం ఇస్తుంటారు. దాని వల్ల శ్వాసలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఈ రోజుల్లో కేవలం పరిశ్రమల వల్లే కాదు ఇతర కారణాల వల్ల కూడా కాలుష్యం బాగా పెరిగిపోతున్నది కాబట్టి, ప్రతి రోజూ కొద్దిగా బెల్లం తినడం మంచిది. కాబట్టి, ప్రతిరోజూ బెల్లం తినడం వల్ల శరీరంలో ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది మరియు గాలిలోని కాలుష్య కారకాలు వల్ల కలిగే నష్టాన్ని తగ్గించుకోవచ్చు.తులసితులసిబాసిల్ లేదా తులసిని 'మూలికల్లో రాణి'గ అని మరియు 'వండర్ హెర్బ్'గఅని కూడా పిలుస్తారు. తులసి మొక్క గాలిని శుద్ధి చేస్తుంది మరియు దానిని విష రహితంగా చేస్తుంది. అలా కాకుండా, సిలో యాంటీఆక్సిడెంట్లు మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ కాంపౌండ్స్ పుష్కలంగా ఉన్నాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి మరియు పొగ తులసి వాయుమార్గాలు మరియు ఊపిరితిత్తులలో రద్దీ మరియు అడ్డంకులను తగ్గించడం ద్వారా శ్వాసకోశ గ్యాన్ని మెరుగుపరుస్తుంది.

# ఉదయం పరకడుపున చిటికెడు బెల్లం+గ్లాసు వేడి నీళ్లు చేసే మాయజాలం మీరే చూడండి..!!



ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో వేడినీరు తాగడం ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థకు ఉత్తమమైనది. అయితే వేడి నీటితో పాటు బెల్లం కూడా తీసుకుంటే మరింత మంచి ఫలితాలను అందిస్తుంది. పళ్ళు తోముకోక ముందే ఉదయాన్నే వేడినీరు చిటికెడు బెల్లం తినడం, వేడినీరు తాగితే ఈ రెండూ చేసే మాయాజాలం గురించి మీకు తెలుసా?ఆయుర్వేదం ప్రకారం, బెల్లం తినడం మరియు వేడి నీరు త్రాగటం వివిధ రోగాలను నయం చేయడానికి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు శరీర పనితీరును మెరుగుపర్చడానికి సహాయపడుతుంది. ఇది శరీరానికి బలాన్ని ఇస్తుందని, ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని సూచిస్తున్నారు. మొత్తం ఆరోగ్యానికి మరియు చర్మ అందాన్ని మెరుగుపరచడానికి ఈ రెండు కాంబినేషన్లు గొప్పవని సూచిస్తున్నారు. మీరు మీ శరీరాన్ని ఆరోగ్యంగా మరియు శక్తివంతంగా ఉంచాలనుకుంటే, ఉదయాన్నే లేచి మీ ఖాళీ పొట్టతో కేవలం 2 ముక్కలు బెల్లం తినండి మరియు ఒక గ్లాసు వేడి నీటిని త్రాగాలి. ఇప్పుడు ఈ రెండింటి కాంబినేషన్ లో ప్రయోజనాలు ఏమిటో చూద్దాం..ప్రయోజనం ౿ 1ప్రయోజనం ౿ 1 బెల్లం చక్కెరకు ఉత్తమ ప్రత్యామ్నాయం. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ బి 1, బి 6 మరియు విటమిన్ సి అధికంగా ఉంటాయి, ఇవి అధిక కేలరీలను బర్న్ చేయడానికి సహాయపడతాయి. ఒక గ్రాము చక్కెరలో బెల్లం కంటే ఎక్కువ కేలరీలు ఉంటాయి. కాబట్టి మీ రోజువారీ కప్పు కాఫీ మరియు టీలకు ఈ అద్భుతమైన బెల్లం వేసి, స్వీట్లు తయారుచేసేటప్పుడు చక్కెరకు బదులుగా బెల్లం వాడండి. ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాదు, స్వీట్ల రుచి భిన్నంగా ఉంటుంది. ప్రధానంగా బరువు తగ్గడానికి కూడా ఇది గొప్ప మార్గం.ప్రయోజనం ౿ 2ప్రయోజనం ౿ 2విరేచనాలు, అపానవాయువు మరియు మలబద్ధకంతో బాధపడేవారు 2 కప్పుల బెల్లం తినవచ్చు మరియు నిద్రవేళకు ముందు 1 గ్లాసు వేడినీరు తాగవచ్చు. ఈ ప్రక్రియ శరీరంలో జీర్ణక్రియల పనులను వేగవంతం చేస్తుంది మరియు ప్రతి ఉదయం మల విసర్జన సులభతరం చేయడానికి మీకు సహాయపడుతుంది. అలాగే, మీరు భోజనం తిన్న తర్వాత బెల్లం ముక్క తింటే, జీర్ణ ఎంజైములు పెరుగుతాయి మరియు జీర్ణక్రియ సజావుగా సాగుతుంది.ప్రయోజనం ౿ 3

బెల్లం యాంటీ-ఆటిజం ఏజెంట్‌గా పనిచేస్తుంది. నిద్రవేళకు ముందు






బెల్లం తినడం మరియు ఒక గ్లాసు వేడినీరు తాగడం వల్ల శరీరంలో సంతోషకరమైన హార్మోన్లు మెరుగుపడతాయి. మీరు సాధారణంగా నిరాశకు గురైనట్లయితే, మీకు రాత్రి తగినంత నిద్ర రాకపోవచ్చు. శతాబ్దాలుగా, బెల్లం నిద్రలేమిని సరిచేయడానికి ఉపయోగిస్తారు.ప్రయోజనం ౿ 4పయోజనం ౿ 4బెల్లం చక్కెరకు మంచి ప్రత్యామ్నాయం ఎందుకంటే బెల్లంలో తక్కువ తీపి మరియు కొవ్వుకు సంబంధించిన అంశాలు తక్కువగా ఉంటాయి. మీరు చక్కెరకు బదులుగా బెల్లం తింటే, మీ దంతాలు మరియు చిగుళ్ళు ఆరోగ్యంగా ఉంటాయి. బెల్లం తో కొద్దిగా ఏలకులు తినడం వల్ల నోటిలోని హానికరమైన బ్యాక్టీరియా తగ్గుతుంది. నోటిలో బ్యాక్టీరియా ఉంటే నోరు దుర్వాసన వస్తుంది. త్రాగే సమస్య ఉన్నవారు నోటి దుర్వాసనతో బాధపడతారు. కానీ బెల్లం మంచి పరిష్కారాన్ని అందిస్తుంది. అలాగే, బెల్లం నోటి వ్యాధుల ప్రభావాన్ని నియంత్రించగలదు.ప్రయోజనం ౿ 5ప్రయోజనం ౿ 5మీరు మొటిమలు మరియు చర్మం రంగు పాలిపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటుంటే, ఉదయాన్నే నిద్రలేచి, పరగడుపు కొద్దిగా బెల్లం తినండి మరియు వేడి నీరు త్రాగాలి. మీరు దీన్ని కొన్ని రోజుల పాటు కొనసాగిస్తే, మీరు మంచి మార్పును చూడవచ్చు. ఇది మంచి ప్రక్షాళనగా పనిచేస్తుంది మరియు చర్మాన్ని ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉంచుతుంది.


ప్రధానంగా బెల్లం తినడం మరియు వేడినీరు తాగడం వల్ల నిర్జలీకరణ ప్రక్రియ ఆలస్యం అవుతుంది.ప్రయోజనం ౿ 6ప్రయోజనం ౿ 6మూత్రపిండాల్లో రాళ్లున్న వారి జీవితం నరకం అవుతుంది.


కానీ అలాంటి వారు బెల్లం తిని వేడి నీరు త్రాగినప్పుడు శరీరంలో ఒక మాయాజాలం జరుగుతుంది . ముఖ్యంగా ఈ చర్య మూత్రపిండాల్లో రాళ్లను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది. రాళ్ళు చాలా తక్కువగా ఉంటే, అవి సులభంగా మూత్రం నుండి బయటపడతాయి.

# పురుషులు ఖచ్చితంగా ఎందుకు బరువు తగ్గాలో మీకు తెలుసా?




నేడు చాలా మంది పురుషులకు పెద్ద పొట్ట వల్ల అందమైన శరీర ఆక్రుతిని కోల్పోతున్నారు. మగవారికి ఆ పొట్ట రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. వ్యాయామం లేకపోవడం, ఒత్తిడి, హార్మోన్ల సమస్యలు మరియు పేలవమైన ఆహారం వంటివి పురుషులలో పొట్ట పెరగడానికి, ఊబకాయగ్రస్తులుగా మారడానికి కారణాలు.ప్రస్తుత కాలంలో పురుషులు ఎక్కువ నిరాశకు లోనవుతారు. అలాగే, పనిభారం కారణంగా, వారికి వ్యాయామం చేయడానికి సమయం లేకపోవడం వల్ల ఫలితంగా వారు పొట్ట చుట్టూ కొవ్వు నిక్షేపణతో కడుపు ఉదర భాగంలో ఉబ్బెత్తైన పొట్టను పొందుతారు, ఇది చాలా ప్రమాదకరమైనది మరియు అనేక వ్యాధులకు దారితీస్తుంది.మహిళల కంటే పురుషులకు పొట్ట పెద్దగా ఒక కుండలా ఉంటుంది. దీన్నే బానపొట్ట అని కూడా పిలుస్తుంటారు. ఇటువంటి పొట్ట కలిగినవారు వెంటనే పొట్టను తగ్గించుకోవడానికి ప్రయత్నించకపోతే , అది చాలా తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సరే, ఇప్పుడు పురుషులు ఎందుకు పొట్ట తగ్గించాలి? ఎందుకు బరువు తగ్గాలన్న శ్నకు గల కారణాలను పరిశీలిద్దాం.ఎందుకు?ఎందుకు? పురుషులు ఆరోగ్యంగా మరియు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా జీవించాలనుకుంటే బరువు తగ్గడం చాలా ముఖ్యం. ఊబకాయం మరియు పొట్ట ఒకరి రూపాన్ని ప్రభావితం చేయడమే కాకుండా వివిధ ప్రాణాంతక అనారోగ్యాలకు దారితీస్తుంది. ఎక్కువ బరువుల మరియు అధిక పొట్ట ఉంటే పురుషులు ఎదుర్కొనే కొన్ని ఆరోగ్య సమస్యలు ఇక్కడ ఉన్నాయి.హై బ్లడ్ ప్రెజర్‌హై బ్లడ్ ప్రెజర్‌బకాయం ఉన్న చాలామంది పురుషులకు ఉన్న అతి ముఖ్యమైన సమస్య రక్తపోటు మరియు కొలెస్ట్రాల్ సమస్యలు. ఈ సమస్యలు అదుపులో లేకపోతే, ఇది చాలా తీవ్రమైన గుండె జబ్బులకు దారితీస్తుంది.గుండె సమస్యలుగుండె సమస్యలుఅధిక పొట్ట వల్ల చాలా మంది పురుషులు వేగంగా గుండె కొట్టుకోవడం మరియు గుండెపోటు వల్ల మాత్రమే చనిపోతున్నారు. ఒత్తిడితో మరియు అనారోగ్యకరమైన జీవనశైలితో జీవించడం వల్ల గుండెపోటు వచ్చే అవకాశం ఉంది.క్యాన్సర్ ్యాన్సర్‌క్యాన్సర్ చాలా మంది పురుషులను ఊబకాయం మరియు పెద్ద



పొట్టతో బాధించే ప్రాణాంతక వ్యాధి. ఊబకాయం ఉన్న పురుషులలో ప్రోస్టేట్ మరియు ప్రేగు క్యాన్సర్లు ఎక్కువగా ఉన్నాయి.డయాబెటిస్‌డయాబెటిస్‌ఎత్తు మరియు ఎత్తుకు తగ్గ బరువు లేకుంటే శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. చక్కెర వల్ల కూడా ముఖ్యంగా హాని కలిగిస్తుంది. ఇది టైప్ 2 డయాబెటిస్ దారి తీస్తుంది.కాలేయ సమస్యలుకాలేయ సమస్యలుపురుషులు అధిక బరువు పెరగడం వల్ల, వారు హెపటైటిస్ లేదా కొవ్వు కాలేయం వంటి కలేయ సమస్యలతో బాధపడే అవకాశం ఉంది. అదనంగా, మీరు గుండెల్లో మంట లేదా అధిక ఆమ్ల స్రావంతో బాధపడవచ్చు.ఆర్థరైటిస్‌ఆర్థరైటిస్‌ఊబకాయం ఉన్న పురుషులు కండరాల మరియు కీళ్ల సమస్యలతో, ముఖ్యంగా మోకాలి సమస్యలతో బాధపడే అవకాశం ఉంది. చాలా మంది పురుషులు ఆర్థరైటిస్‌తో బాధపడతారు.తర సమస్యలుఇతర సమస్యలుబరువు తగ్గకుండా శరీర బరువు ఎక్కువగా ఉండే పురుషులు, వారు నిద్ర రుగ్మతలు, పిత్తాశయ వ్యాధి లేదా పిత్తాశయ రాళు, వినికిడి మరియు నేర్చుకోవడంలో ఇబ్బంది మరియు మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడవచ్చు.ఇప్పుడు బరువు తగ్గడం వల్ల మరియు పొట్ట తగ్గించుకోవడం వల్ల పురుషులు ఏ ప్రయోజనాలు పొందుతారో చూద్దాం. ఆరోగ్యకరమైన హృదయం ఆరోగ్యకరమైన హృదయంమీరు ఊబకాయం కలిగి ఉంటే, గుండె పనితీరులో ప్రభావం చూపుతుంది, వివిధ గుండె సమస్యలను కలిగిస్తుంది. మీరు ఊబకాయాన్ని తగ్గిస్తే, అధిక రక్తపోటు ప్రమాదం తగ్గుతుంది మరియు మీ గుండె ఆరోగ్యంగా ఉంటుంది.మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందిమంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందిమీరు బరువు తగ్గి క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే, మీ శరీరం మంచి కొలెస్ట్రాల్ మొత్తాన్ని పెంచుతుంది. ఒక వ్యక్తి శరీరం చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచినప్పుడు, గుండె సమస్యలు తగ్గుతాయి.





# నాగిని టాలీవుడ్ భవితవ్యం!



మౌనిరాయ్ అలియాస్ నాగిని టాలీవుడ్ ఆడియన్స్ కు పరిచయం అవసరం లేని పేరు. బుల్లి తెర సీరియ ళ్లతో అమ్మడు ఎంతో ఫేమస్ అయింది. అందులోనూ నాగిని పాత్ర పోషించాలంటే మౌనీ రాయ్ మాత్రమే స్పెషలిస్ట్ అనిపించింది. హిందీ సీనియల్ డబ్బింగ్ నటి అయినా నాగిని వచ్చిన గుర్తింపు మాత్రం అసాధారణమైంది. ఆ క్రేజ్ తోనే బాలీవుడ్ లో అవకాశాలు కూడా అందుకుంటుంది. తాజాగా 'విశ్వంభర' సినిమాకు ప్రమోట్ అయిన సంగతి తెలిసిందే. మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తోన్న ఈ సినిమాలో అమ్మడు ఐటం పాటలో అలరించనుంది. సత్యలోకంలో నాగిని చిరుతో స్టెప్ అందుకోబోతుంది. రగులుతోంది మొగలి పొద టైప్ లోనే పాట పీక్స్ లో ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. డాన్స్ పరంగా మౌనీరాయ్ స్పెషలిస్ట్. ఇండస్ట్రీకి రాకముందే అన్ని రకాల డాన్సులపై పట్టు సాధించింది. తనలో అన్ని రకాల అర్హతలు ఉండటంతోనే ఏరికోరి మరీ ఎంపిక చేసారు. అయితే ఈ సినిమా తర్వాత నాగిని టాలీవుడ్ కెరీర్ ఎలా ఉంటుంది? అన్నది చూడాలి. టాలీవుడ్ లో తెలుగు ట్యాలెంట్ కంటే పక్క రాష్ట్రం వాళ్లకు...పొరుగింట వాళ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు. మన వాళ్లలో నేనిది వాళ్లలో ఏదో ఉందని పిలిచి మరీ ఛాన్సులిస్తుంటారు. ఈ నేపథ్యంలో మౌనీ రాయ్ భవితవ్యం టాలీవుడ్ లో ఎలా ఉంటుందో చూడాలి. టాలీవుడ్ లో సక్సెస్ అయితే కెరీర్ ఎలా ఉంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు. స్టార్ హీరోలంతా ఆమెతోనే ఐటం పాటలు కోరుకుంటారు. తెలుగింట పుల్ల కూర అంతా అలా ఫేమస్ అయిందే. అందులోనూ నాగిని స్పెషల్ సాంగ్స్ లో ఎక్స్ పర్ట్. 'రన్' అనే పంజాబీ చిత్రంలో రెండు దశాబ్దాల క్రితమే కుర్రకారును ఊపేసింది. అటుపై 'కేజీఎఫ్', 'వేద' లాంటి చిత్రాల్లోనూ పెర్ఫార్మెన్స్ ఇచ్చింది. కానీ వాటితో పెద్దగా ఫేమస్ కాలేక పోయింది. ఒకటి కన్నడ చిత్రం కావడం..మరోటి హిందీ సినిమా కావడంతో ఆ రకంగా లైమ్ లైట్ లోకి రాలే కపోకపోయింది. కానీ తెలుగు సినిమాలో ఐటం పాట అంటే పీక్స్ లో ఉంటుంది. సక్సెస్ అయితే గుర్తింపు అదే స్థాయిలో ఉంటుంది.







# దీపిక టాలీవుడ్ ఎంట్రీ ఆలస్యం కూడా అమృతమే!



బాలీవుడ్ నటి దీపికా పదుకొణే 'కల్కి 2898' చిత్రంతో టాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. గర్భవతి సుమతి పాత్రలో దీపిక అలరించింది. తెరపై ఆ పాత్ర కనిపించింది కాసేపే అయినా ఎంతో ఎగ్జైట్ మెంట్ కు గురిచేసిన రోల్ అది. కల్కి రెండవ భాగంలో కథ అంతా ఆ పాత్ర చుట్టూనే తిరుగుతుంది. అలా దీపిక తెలుగు ఆడియన్స్ కు సుపరిచితురాలిగా మారిపోయింది. ప్రస్తుతం బన్నీ 22వ చిత్రంలో కూడా తానే హీరోయిన్ గా ఎంపికైన సంగతి తెలిసిందే. దీపిక ఇమేజ్ కి మరిన్ని అవకాశాలు రావడం ఖాయం. ఆమె నటలించాలేగానీ కోట్ల పారితోషికం ఆఫర్ చేయడానికి నిర్మాతలంతా సిద్దంగా ఉన్నారు. ఇదంతా ఇప్పుడు. అసలు దీపిక తెలుగు తెరకు పరిచయం కావాల్సింది కల్కి తో కాదు. కొన్ని దశాబ్ధాల క్రితమే అన్న సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీపికా పదుకొణే కన్నడ చిత్రం 'ఐశ్వర్య'తో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. తెలుగులో మన్మధుడు సినిమాకు రీమేక్ రూపం అంది. అయితే అదే సమయంలో జయంత్ సి. పరాన్జీ దర్శకత్వంలో తెలుగులో ఓ సినిమా తె రకెక్కింది. అందులో ఓ పాటలో దీపికా పదుకొణే డాన్స్ చేసిందన్న విషయం ఇప్పుడే తెలిసింది. ఈ విషయం దీపిక స్వయంగా తెలిపింది. అయితే అప్పట్లో ఆ సినిమా రిలీజ్ కాకపోవడంతో కల్కి సినిమానే దీపికా పదుకొణే టాలీవుడ్ ఎంట్రీ చిత్రమైందని తెలిపింది. లేదంటే దశాబ్ధాల క్రితమే దీపిక టాలీవుడ్ లో కనిపించేది. కొన్ని సార్లు ఆలస్యమైనా అద్భుతాలు జరుగుతాయి అనడానికి దీపిక ఓ ఉదాహరణ. అప్పుడే దీపిక లాంచ్ అయి ఉంటే? ఆ సినిమా ఎలా ఉండేదో తెలిసేది కాదు. కల్కి తో పాన్ ఇండియాలో భారీ ఎత్తున లాంచ్ అయింది. తెలుగులో ఆమెకు ఓ గొప్ప అనుభూతిని ఈ సినిమా అందించింది. అప్పు డు లక్షల్లో పారితోషికం తీసుకుని ఉండేది. కానీ నేడు కోట్లలో అందుకుంటోంది. అందుకే ఒక్కోసారి ఆలస్యం కూడా అమృతం అవుతుంది.

# గాయాలతోనే కానిచ్చేసిన హీరో హీరోయిన్!



ఈ మధ్య సినిమాలన్నీ ఏదొక కారణంగా షూటింగులు లేటవుతున్న సంగతి తెలిసిందే. కొన్ని సినిమాలు షూటింగుల వల్ల లేటైతే మరికొన్ని వీఎఫెక్స్, పోస్ట్ ప్రొడక్షన్ వల్ల ఆలస్యమవుతున్నాయి. ఇంకొన్ని సినిమాలు ఆయా చిత్ర షూటింగ్ టైమ్ లో జరిగే ప్రమాదాల వల్ల లేటవుతున్నాయి. అయితే ఈ మధ్య షూటింగుల్లో ప్రమాదాలు జరగడం బాగా ఎక్కువైపోయింది. మొన్నా మధ్య సెట్ కాలిపోవడంతో కాంతార2 షూటింగ్ ఆగిపోగా, రీసెంట్ గా బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ నటిస్తున్న కింగ్ సినిమాలో కూడా ప్రమాదం జరిగి షూటింగ్ ఆగిపోయిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మరో సినిమా షూటింగ్ స్పాట్ లో ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. టాలీవుడ్ టాలెంటెడ్ నటుడు అడివి శేష్ హీరోగా తెరకెక్కుతున్న డెకాయిట్ సెట్స్ లో ప్రమాదం జరిగింది. ౦శ్రీబనీ ఖీవజీట - రానాకు మళ్లీ ఈడీ నోటీసులు! షూటింగ్ జరుగుతుండగా ప్రమాదవశాత్తూ హీరో అడివి శేష్, హీరోయిన్ మృణాల్ ఠాకూర్ కిందపడగా వారికి కాస్త బాగానే దెబ్బలు తగిలినట్టు తెలుస్తోంది. గాయాలైనప్పటికీ వారిద్దరూ ఆ గాయాలతోనే షూటింగ్ ను పూర్తి చేశారని సమాచారం. అయితే డెకాయిట్ షూటింగులో ప్రమాదం జరగడం ఇదేం మొదటిసారి కాదు, గతంలో కూడా ఇలాంటి ప్రమాదాలు జరగ్గా షూటింగ్ సెట్ లో గాయపడ్డట్టు మృణాల్ ఫోటోలు కూడా షేర్ చేసిన సంగతి తెలిసిందే. షానిల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. తెలుగు, హిందీ భాషల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఇంకా ఈ ప్రమాదానికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడింది లేదు.

# బాలయ్య రిస్క్‌ను తప్పక అభినందించాల్సిందే!

ఆరు పదుల వయసులో కూడా నందమూరి బాలకృష్ణ వరుస సినిమాలు చేస్తూ కుర్ర హీరోలకు పోటీ ఇస్తున్నారు. ఇంకా చెప్పాలంటే యంగ్ హీరోల కంటే కూడా బాలయ్య ఫాస్ట్ గా సినిమాలు చేస్తూ దూసుకెళ్తున్నారు. అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ సినిమాలతో వరుస సక్సెస్‌లు అందుకున్న బాలకృష్ణ ఆ జోష్ లోనే తన తర్వాతి సినిమాను చేస్తున్నారు. ప్రస్తుతం బాలయ్య తన తర్వాతి సినిమాను బోయపాటి శ్రీనుతో చేస్తున్న సంగతి తెలిసిందే. బాలయ్య, బోయపాటి అంటే సినిమాపై ఏ స్థాయిలో అంచనాలు ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికే వీరిద్దరి కలయికలో మూడు సినిమాలురాగా ఆ మూడూ ఒకదాన్ని మించి మరొకటి హిట్లుగా నిలవడంతో ఇప్పుడు వస్తున్న సినిమాపై మంచి హైప్ ఉంది. దానికి తోడు ఇప్పుడు వీరిద్దరి కలయికలో వస్తున్న సినిమా బ్లాక్ బస్టర్ అఖండకు సీక్వెల్ కావడంతో అఖండ2పై అందరి అంచనాలు మరింత భారీగా ఉన్నాయి. పాన్ ఇండియా లెవెల్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతుంది. సినిమాలో కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తూ బోయపాటి అఖండ2 షూటింగ్ ను నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ ను మోతుగూడెంలోని నదీ ప్రవాహం వద్ద ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. దానికి సంబంధించిన వీడియో కూడా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఎంతో వేగంగా ప్రవహిస్తున్న నదిలోకి బాలయ్య ఎలాంటి డూప్ లేకుండా వెళ్లి మరీ ఓ సీన్ ను చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ఏజ్ లో కూడా బాలయ్య ఇలాంటి రిస్క్ తీసుకోవడాన్ని అందరూ అభినందిస్తున్నారు. ప్రగ్యా జైశ్వాల్, సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు తమన్ సంగీతం అందిస్తుండగా సెప్టెంబర్ 25న అఖండ2 ప్రేక్షకుల ముందుకు రానుంది.






Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**